ప్రజాశక్తి
గురువారం 25 డిసెంబర్ 2025
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

ఉద్యమ నేతపై ఇంతటి నిర్బంధమా ?

సిపిఎం నాయకులు అప్పలరాజు

ప్రజాశక్తి - నక్కపల్లి, అనకాపల్లి రూరల్ విలేకరులు

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, రైతు సంఘం నేత ఎం.అప్పలరాజుపై పోలీసులు పలు సెక్షన్లు పెట్టి, పీడీ యాక్ట్ కింద అరెస్టు చేసి విశాఖ సెంట్రల్ జైలుకు తరలించడం ఉమ్మడి

- అప్పలరాజుపై పీడీ యాక్ట్ పట్ల ప్రజానీకం ఆగ్రహం
- హోం మంత్రి, కలెక్టర్ తీరుపై విమర్శలు

విశాఖలో జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. బుధవారం ఉదయాన్నే అప్పలరాజు ఇంటిని పోలీసులు చుట్టుముట్టి అతన్ని అరెస్టు చేశారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ డిటెన్షన్ ఆర్డర్ జారీ చేశారు. ఈ ఏడాది ఆగస్టు 6 నుంచి అక్టోబర్ 12 మధ్య మూడు నెలల కాలంలో అప్పలరాజు ఏడు పర్యాయాలు అరెస్టు అయినట్టు పేర్కొన్నారు. హత్యాయత్నం, అక్రమ సమూహం, అక్రమ ప్రవేశం వంటి కేసులు అతనిపై నమోదై ఉన్నట్టు కలెక్టర్ తెలిపారు. వాస్తవానికి అప్పలరాజు తన జీవితకాలంలో అత్యధిక భాగం ప్రజల సమస్యల పరిష్కారానికే పోరాటం చేశారు. శాంతియుతంగా ఉద్యమించారు. పర్యావరణానికి, ప్రజలకు మిగతా 2లో..

అనకాపల్లి జిల్లాలో నిరసనల వెల్లువ

అప్పలరాజుపై అక్రమంగా పీడీ యాక్టు పెట్టి అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. సిపిఎం ఆధ్వర్యంలో అనకాపల్లి బాటా సెంటర్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డులోనూ, దేవరాపల్లి, కశింకోట మండల కేంద్రాల్లోనూ, నర్సీపట్నం లోనూ నిరసన కార్యక్రమాలు చేపట్టారు.

అనకాపల్లిలో రాస్తారోకో నిర్వహిస్తున్న నాయకులు

అప్పలరాజు కుటుంబానికి సిపిఎం నేతల పరామర్శ

ఎస్.రాయవరం మండలం ధర్మవరంలో అప్పలరాజు కుటుంబ సభ్యులను బుధవారం రాత్రి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం, జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గనిశెట్టి సత్యనారాయణ తదితరులు పరామర్శించి, ధైర్యం చెప్పారు. అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, ఎం.రాజేష్, రాజు, ఎం.మహేష్ బాబు, కాశీరావు తదితరులు పాల్గొన్నారు. తొలుత అప్పలరాజును విశాఖలోని కేంద్ర కారాగారం వద్ద లోకనాథం పరామర్శించారు.

అప్పలరాజు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న లోకనాథం తదితరులు

పీడీ యాక్ట్‌ను ఉపసంహరించాలి : లోకనాథం

అప్పలరాజుపై అక్రమంగా బనాయించిన పీడీ యాక్ట్‌ను వెంటనే ఉపసంహరించాలని, ఆయనను విడుదల చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం డిమాండ్ చేశారు. అనకాపల్లి జిల్లాలో ప్రజల సమస్యలపై నిరంతరం పనిచేస్తున్న ఆయనను చట్టవిరుద్ధంగా నిర్బంధించడాన్ని ఖండించారు. ప్రజలకు, పర్యావరణానికి తీవ్ర నష్టం చేకూర్చే బల్క్ డ్రగ్ పార్కునకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నందునే కక్ష పూరితంగా అప్పలరాజుపై నిర్బంధం విధిస్తున్నారని పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ అధికార పార్టీ నేతల అడుగులకు మడుగులొత్తుతున్నారన్న విమర్శలు ఇప్పటికే ఉన్నాయని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బల్క్ డ్రగ్‌పై వంగలపూడి అనిత చాలా మాటలు చెప్పారని, అధికారం చేపట్టి హోం మంత్రి అయ్యాక వాటన్నింటినీ గాలికొదిలేసి కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు.

మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

వార్త 2లో..

విశాఖ రైల్వేస్టేషన్‌కు అంతర్జాతీయ హంగులు

వార్త 2లో..

ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం

వార్త 6లో..

కోలాట ప్రదర్శనతో ఆకట్టుకున్న మహిళలు

అనకాపల్లి శ్రామిక ఉత్సవ్ అదుర్స్

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

ప్రజాశక్తి - అనకాపల్లి

సిఐటియు అఖిల భారత మహాసభ విశాఖపట్నంలో ఈ నెల 31 నుంచి జనవరి 4 వరకూ నిర్వహిస్తున్న నేపథ్యంలో అనకాపల్లిలో బుధవారం తలపెట్టిన శ్రామిక ఉత్సవ్ సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. స్థానిక నెహ్రూ చౌక్ జంక్షన్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన బ్రాంచ్ ఎదురుగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో అనకాపల్లి నేతాజీ హాస్టల్, సిటీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు, జీవీఎంసీ స్కూల్ విద్యార్థుల దేశభక్తియుత నృత్యాలు కట్టిపడేశాయి. ఐద్వా కోలాట బృందం గురువు సిహెచ్. మంగతాయారు మిగతా 2లో..

నగరంలో క్రిస్మస్ సందడి

ముస్తాబైన పురాతన చర్చిలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : నగరంలో క్రిస్మస్ సందడి జోరందుకుంది. గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకోవడానికి అన్ని చర్చిలు రంగురంగుల దీపాలతో, అలంకరణలతో సిద్ధమయ్యాయి. నగరంలో అన్ని ప్రాంతాలలో కలిపి సుమారు 200కు పైగా గుర్తింపు కలిగిన చర్చిలు ఉన్నాయి. అయితే మిగిలిన ప్రాంతాలతో పోలిస్తే విశాఖ పాత నగరంలో ఉన్న చర్చిలు ఎంతో పురాతనమైనవి. వీటికి ఎంతో చారిత్రక నేపథ్యం ఉంది. వందల సంవత్సరాలుగా ఈ చర్చిలు పనిచేస్తున్నాయి. అటువంటి వాటిలో మెయిన్ రోడ్డు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానానికి సమీపంలో 200 ఏళ్లు పూర్తి చేసుకున్న లండన్ మిషన్ మెమోరియల్ చర్చి ఒకటి.

ఏర్పాట్లు పూర్తి

ఎల్ఎంఎల్ సిఎస్ఐ చర్చి, సెయింట్ ఆంథోనీ చర్చి, సెయింట్ అలోసిఎన్ చర్చి, సెయింట్ జాన్స్, సెయింట్ ప్యారీస్, సెయింట్ పీటర్స్, ఆంధ్రా బాప్టిస్ట్ చర్చి చెక్కు చెదరని విశ్వాసానికి ప్రతీకలుగా నేటికీ నిలుస్తున్నాయి. ఈ చారిత్రక కట్టడాలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మహారాణిపేటలోని మిగతా 2లో..

రంగురంగుల విద్యుత్ కాంతులతో మిరమిట్లుగొలుపుతున్న విశాఖ నగరంలోని ఓ చర్చి

మొదటి పేజీ తరువాయి..

ఉద్యమ నేతపై ఇంతటి నిర్బంధమా ?

తీవ్ర నష్టం చేకూర్చే బల్క్ డ్రగ్ పార్కునకు వ్యతిరేకంగా ప్రజలతో కలిసి గళమెత్తారు. దీన్ని ఓర్వలేకనే పీడీ యాక్ట్‌ను ప్రభుత్వం ప్రయోగించినట్టు జిల్లా ప్రజలు చెప్పుకుంటున్నారు. ప్రజా సమస్యలపై పోరాడిన వారిపై అణచివేత చర్యలు చేపట్టడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అంటున్నారు. పాయకరావుపేట ఎమ్మెల్యే, రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత జోక్యంతోనే అప్పలరాజుపై పోలీసులు నిర్బంధం పెంచినట్టు చెప్పుకుంటున్నారు. అప్పలరాజుపై అక్రమంగా పెట్టిన పీడీ యాక్ట్‌ను ఉపసంహరించి, అతన్ని విడుదల చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఎందుకీ చర్యలు ?

ఫార్మా లాబీ, కార్పొరేట్లకు కొమ్ముకాసే విధానాలు అవలంబిస్తూ, వారిని సంతృప్తి పరచడానికే కూటమి ప్రభుత్వం ఇటువంటి నిరంకుశ చర్యలకు పాల్పడుతోందని అభ్యుదయవాదులు, పర్యావరణవేత్తలు అంటున్నారు. ఏనాడో ఉమ్మడి రాష్ట్రంలో 2013 మేలో నమోదైన వాటి మొదలు తాజాగా రాజయ్యపేట బల్క్‌డ్రగ్ పార్క్ కేసు వరకూ మొత్తం 19 కేసుల్లో ప్రభుత్వం అప్పలరాజును నిందితునిగా పేర్కొనడంపై వారంతా విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అప్పల రాజును నిర్బంధించాలన్న దురుద్దేశంతోనే పీడీ యాక్ట్‌ను బనాయించారని వారంతా అంటున్నారు. ప్రజల ప్రయోజనాలు, ముఖ్యంగా భూములు కోల్పోతున్న పేద రైతులు, అందునా అసైన్డ్ భూములు సాగుచేస్తున్న దళిత, గిరిజన బలహీనవర్గాల వారి కోసం, అలాగే వృత్తి, ఉపాధి కోల్పోయే వ్యవసాయ కార్మికులు, మత్స్యకారులు, ఇతర వృత్తిదారుల ప్రయోజనాలను కాపాడడానికి అప్పలరాజు శాంతియుతంగా ఉద్యమాల్లో పాల్గొన్నారని గుర్తుచేశారు.

నగరంలో క్రిస్మస్ సందడి

సెయింట్ ఆంటోనీ చర్చికి ఎంతో ఘన చరిత్ర ఉంది. 1917లో ప్రారంభమైన ఈ చర్చి 2017 నాటికి వందేళ్లు పూర్తి చేసుకుని శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంది. 106 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయాన్ని 1972లో అధునీకరించారు. అక్కడ ప్రతి ఆదివారంతో పాటు క్రిస్మస్, గుడ్ ఫ్రైడే రోజుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. ముఖ్యంగా జూన్‌లో పునీత అంథోనీ వారి పండగ ఇక్కడ ఎంతో వైభవంగా జరుగుతుంది. ఈ ఏడాది క్రిస్మస్ సందర్భంగా చర్చిని విద్యుత్ దీపాలతో అలంకరించారు. పాదర్ బాలసౌరి ఆధ్వర్యంలో ఈ చర్చి నడుస్తోంది.

ప్రదర్శనలతో ఆకట్టుకున్న మెజీషియన్

అనకాపల్లి శ్రామిక ఉత్సవ్ అదుర్స్

నేతృత్వంలో మాణిక్యం, డిడి వరలక్ష్మి, వాణిశ్రీ, లక్ష్మి బృందం ఒ సేయ్ రాములమ్మ, ఎక్కడ వచ్చింది స్త్రీకి స్వాతంత్ర్యం, ఎర్రజెండా.. ఎర్రజెండా పాటలకు నృత్యాలు చేసి అలరించారు. ఎన్‌టిపిసి ఉద్యోగి నాయక్ ఆధ్వర్యంలో ప్రదర్శించిన మ్యాజిక్ షో ఆలోచింపజేసింది. సొంట్యాన మురళి, మార్టూరు అజయ్, పెంటకోట లీలారాణి, దార్ల శ్రీనివాసరావు ఆలపించిన సినీ, దేశభక్తి గేయాలకు చప్పట్ల వర్షం కురిసింది. శ్రామిక ఉత్సవ్‌లో పాల్గొన్న వారికి పట్టణ సిఐ ప్రేమ్ కుమార్, రూరల్ సిఐ అశోక్ కుమార్, ట్రాఫిక్ సిఐ వెంకట నారాయణ, ఎపి రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయనబాబు, సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వివి.శ్రీనివాసరావు, ఆర్ శంకర్‌రావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గంటా శ్రీరామ్ చేతుల మీదుగా జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాళ్ల తేలయ్య బాబు, బొప్పే ఉమామహేశ్వరరావు, పరమేశ్వరరావు, నాగిరెడ్డి సత్యనారాయణ, పాంగి చలపతి, బొమ్మల రాము, గోవిందు పొట్నూరి, ఎస్.నూకరాజు, నిమ్మకాయల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

41 మందితో టిడిపి విశాఖ పార్లమెంట్ కమిటీ

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్: టిడిపి విశాఖపట్నం పార్లమెంట్ కమిటీ జాబితాను పార్టీ అధిష్టాన వర్గం ప్రకటించింది. 41 మందితో కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ అధ్యక్షునిగా చోడే వెంకట పట్టాభి (విశాఖ తూర్పు), ప్రధాన కార్యదర్శిగా లొడగల కృష్ణ (విశాఖ ఉత్తర) ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. వీరు కాకుండా ఉపాధ్యక్షులు 9 మంది, ఆర్గనైజింగ్ కార్యదర్శిలు 9 మంది, స్పోక్స్ మెన్స్ 9 మంది, కార్యదర్శులు 9 మంది, వీరు కాకుండా పార్లమెంట్ ఆఫీస్ కార్యదర్శి, కో ఆర్డినేటర్, మీడియా కోఆర్డినేటర్ ఒక్కొక్కరిని నియమించారు.

విశాఖ రైల్వేస్టేషన్‌కు అంతర్జాతీయ హంగులు

ప్రజాశక్తి-ఎంవిపి.కాలనీ: విశాఖ రైల్వేస్టేషన్ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా, అద్భుతమైన మౌలిక సదుపాయాలతో సరికొత్త రూపు సంతరించుకోబోతోంది. బుధవారం విశాఖ రైల్వేస్టేషన్‌లో అధికారులతో కలిసి పర్యటించిన ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్, ఈ పునర్నిర్మాణ ప్రాజెక్టుపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న 8 ప్లాట్‌ఫామ్‌ల సంఖ్యను 14కి పెంచబోతున్నామని, దీనికి అనుగుణంగా 16 రైల్వే లైన్లు వచ్చేలా ప్రణాళికలు సిద్ధమయ్యాయని ఎంపీ తెలిపారు. ప్రాజెక్టులో భాగంగా మొదట జ్ఞానపురం (పశ్చిమ) వైపు ఉన్న పాత భవనాన్ని తొలగించి, అక్కడ అత్యాధునిక వసతులతో కూడిన అతిపెద్ద భవనాన్ని నిర్మిస్తారు. తర్వాతే తూర్పు వైపు ఉన్న ప్రధానస్టేషన్ భవన నిర్మాణ పనులు చేపడతారని ఆయన స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో రద్దీకి అనుగుణంగా విస్తరించేందుకు వీలుగా, భవన పునాదులను 11 అంతస్తుల వరకు తట్టుకునేలా నిర్మించాలని రైల్వే మంత్రి సూచించారని, అందుకు తగినట్లుగా స్ట్రక్చరల్ రీ-డిజైనింగ్ జరుగుతోందని ఎంపీ వివరించారు. ఈ పునర్నిర్మాణ పనుల్లో భాగంగా తూర్పు పశ్చిమ స్టేషన్లను కలుపుతూ విశాలమైన ఏరో బ్రిడ్జి నిర్మిస్తారు. ఇప్పుడున్న 3 మీటర్ల వెడల్పు గల ఫుట్‌ఓవర్ బ్రిడ్జిల స్థానంలో 12 మీటర్ల వెడల్పు గల బ్రిడ్జిలు రానున్నాయి. సుమారు 350 కార్లు, 1500 బైక్‌లను నిలిపేలా అత్యాధునిక పార్కింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు. సుమారు 500 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఈ ప్రాజెక్టు కోసం పాత నిర్మాణాల తొలగింపునకు ఇప్పటికే 20 కోట్లు వ్యయం చేశామన్నారు. బిల్డింగ్‌ప్లాన్ తుది ఆమోదం లభించిన వెంటనే 18 నుంచి 21 నెలల కాలంలోనే పనులు పూర్తి చేస్తామని వెండార్ సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఎయిర్‌పోర్ట్ తరహాలోనే ప్రయాణికుల రాకపోకలకు ప్రత్యేక మార్గాలు ఉంటాయని, రద్దీ సమయాల్లోనూ ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, విశాఖపట్నం డివిజన్ రైల్వేయూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యులు చలసానిగాంధీ, సిఎజ అంకుష్ గుప్తా, చీఫ్ ఇంజనీర్లు రైల్వేస్టేషన్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ: నగర ప్రజలకు మౌలిక వసతులు కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం మూడో జోన్ 18వ వార్డు పరిధిలోని ఎంవిపి కాలనీ సెక్టర్-9 లో సుమారు 66.50 లక్షల జివిఎంసి నిధులతో నిర్మించిన సామాజిక భవనం మొదట అంతస్తు నిర్మాణానికి విశాఖ ఎంపి ఎం.శ్రీభరత్, తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, కార్పొరేటర్ గొలగాని మంగవేణితో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మేయర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతులు కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ అభివృద్ధి పై ప్రత్యేకదృష్టి సారించారని, అందుకు అనుగుణంగా నగరాభివద్ధి జరుగుతోం దన్నారు. 18 వ వార్డు ప్రజల అవసరం మేరకు సామాజిక భవనం మొదటి అంతస్థు నిర్మాణానికి నేడు శంకుస్థాపన చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శివప్రసాద్, జివిఎంసి కార్యనిర్వాహక ఇంజనీర్, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు, సహాయక ఇంజనీరు, సచివాలయం కార్యదర్శులు , తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పట్టాభిరామ్, వార్డు అధ్యక్షులు గొలగాని పోలారావు, పలువురు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ విశాఖపట్నం ఫ్యామిలీ జడ్జి కమ్ 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

బిట్వీన్ **F.C.O.P. 1434/2024**

కర్రి ఈశ్వరరావు ...పిటీషనర్

అండ్

కర్రి (గుజ్జాల) ఝాన్సీ & 4 అదర్స్ ...రెస్పాండెంట్స్

నోటీసు

టు

R-2: కిలాడి రవి, S/o. not known, హిందు, వయస్సు: సుమారు 25 సం॥లు, C/o. మహాత్మాగాంధీ కేన్సర్ హాస్పిటల్, యం.వి.పి. కాలనీ, విశాఖపట్నం

R-3: చిటికెల నాయుడు, S/o. not known, హిందు, వయస్సు: సుమారు 24 సం॥లు, C/o. మహాత్మాగాంధీ కేన్సర్ హాస్పిటల్, యం.వి.పి. కాలనీ, విశాఖపట్నం.

R-4: శ్రీ సురేష్, S/o. not known, హిందు, వయస్సు: సుమారు 25 సం॥లు, పర్మినెంట్ నివాసం:గోపాలపట్నం, శ్రీకాకుళం జిల్లా, పనిచేయునది: మహాత్మాగాంధీ కేన్సర్ హాస్పిటల్, యం.వి.పి. కాలనీ, విశాఖపట్నం.

R-5: శ్రీ రాజేష్, S/o. not known, హిందు, వయస్సు:26 సం॥లు,పనిచేయునది: సూపర్‌వైజర్, మహాత్మాగాంధీ కేన్సర్‌హాస్పిటల్ యం.వి.పి. కాలనీ, విశాఖపట్నం-17.

ఇందుమూలంగా పై తెలిపిన రెస్పాండెంట్లకు తెలియజేయునది ఏమనగా పైనెంబరు పిటీషన్ లో పైతెలిపిన పిటీషనర్ గారు విడాకుల కొరకు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీరు 2 to 5 రెస్పాండెంట్లు అయివున్నారు. సదరు పిటీషన్ నందు కోర్టు ద్వారా పంపిన నోటీసులు అందుకొనని కారణంగా ఈపేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీచేసియున్నారు. కావున పైపిటీషన్ లో మీ హాజరు కొరకు **తేది. 30-12-2025**న వాయిదా అయివున్నది. ఆ దినమున మీరు **ఉ॥గం॥10.30ని॥**లకు స్వయంగాగానీ, వకీలు గారి ద్వారాగాని పైతెలిపిన శ్రీకోర్టులో హాజరై మీఆక్షేపణలను తెలియజేసు కొనవలెను. లేనియెడల పైపిటీషన్‌లో మీకు ఎటువంటి ఆక్షేపణలు లేవని భావించి శ్రీకోర్టు వారు మీపరోక్ష మందు తీర్మాణించెదరని మీకు తెలియజేయడమైనది.

(By Order of the Hon'ble Court)
Y. VASANTA KUMARI
P. ASHOK KUMAR & T. SITHARAM
Advocates, Visakhapatnam.

IN THE COURT OF THE MACT SPL JUDGE FOR WOMENT COURT AT KHAMMAM.
I.A. No. 3/2025
in
MVOP No. 636/2022

Between :
Pasham Rajesh ...Claim Petitioner
And
Bairaboina Yadagiri & anothers ... Respondents

To
Respondent No. 3
Yellapu Venkata Mohan Rao, S/o. Kasi Visweswara Rao, Age : 52 years, Occu : GMR Labour Contractor, R/o. Yalamanchili, Vishakapatnam Dist. Andhra Pradesh.

NOTICE

Take notice that the above named claim petitioners have filed the above OP against the respondents claiming compensation. The above case is stands posted to **12-01-2026** for your appearance. Therefore you are here by directed to appear before the Hon'ble Court on **12-01-2026 at about 10-30am** in person or through an advocate without fail. Failing which the matter will be decided exparte against you.

// BY ORDER OF THE COURT //
POTLA VENKATA RAMANA
Advocate, KHAMMAM. **Cell : 9440350406**

IN THE HON'BLE COURT OF THE XIII ADDL. DISTRICT JUDGE AT : GAJUWAKA
M.V.O.P. 749/2022

Between :
Nunna Sai Charan ...Petitioner
And
Chinnala Sriramulu and others ...Respondents

NOTICE

To
R-1: Chinnala Sriramulu, S/o.Appanna, R/at D.No.16-144, Nadpur, Gajuwaka, Visakhapatnam.

This to inform that Please, take notice that the above named petitioner filed the above case against you for grant of compensation before the Hon'ble XIII Addl. District Judge Court, Gajuwaka, Visakhapatnam and the same was posted to **06-01-2026** for your appearance either in person by anauthorized representative at **10.30 A.M.** before the Hon'ble XIII Addl. District Judge Court, Gajuwaka, Visakhapatnam, failing which the matter will be decided in your absence.

(By Order of the Hon'ble Court)
N. VASANT KUMAR,
Advocate
D.No.58-10-3, Karasa, N.A.D. Post, Visakhapatnam-9

IN THE HON'BLE COURT OF THE XIII ADDL. DISTRICT JUDGE AT : GAJUWAKA
M.V.O.P. 752/2022

Between:
Nunna Sai Charan ...Petitioner
And
Chinnala Sriramulu and others ...Respondents

NOTICE

To
R-1: Chinnala Sriramulu, S/o. Appanna, R/at D.No.16-144, Nadpur, Gajuwaka, Visakhapatnam.

This to inform that Please, take notice that the above named petitioner filed the above case against you for grant of compensation before the Hon'ble XIII Addl. District Judge Court, Gajuwaka, Visakhapatnam and the same was posted to **06-01-2026** for your appearance either in person by an authorized representative at **10.30 A.M.** before the Hon'ble XIII Addl. District Judge Court, Gajuwaka, Visakhapatnam, failing which the matter will be decided in your absence.

(By Order of the Hon'ble Court)
N. VASANT KUMAR,
Advocate
D.No.58-10-3, Karasa, N.A.D. Post, Visakhapatnam-9

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT :: HYDERABAD
O.S.NO.3724 OF 2024

Between:
Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, Represented by the Manager ...Plaintiff
And
Sri Gude Sanyas Rao, S/o. Late. Sri Appala Swamy, Occ: APSRTC Employee,R/o. C/o. B.S. Narayana, MIG-I340, II Bus stop, Visakhapatanam - 530041 ...Defendant

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.1,41,978.31Ps. (Rupees One Lakh Forty One Thousand Nine Hundred Seventy Eight and Thirty One Paise only) together with subsequent interest @2.95% per month compounded monthly and service charges from date of suit till realization and costs and the same stands posted to **22-01-2026** for your appearance in person or through duly appointed Advocate at **10-30**A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff
H.No.16-11-16/T/5, West Prasanthnagar Colony, Moosarambagh, Hyderabad-500 036

IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT :: HYDERABAD
O.S.NO.2634 OF 2024

Between:
Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, represented by the Manager ..Plaintiff
And
Sri Raja Shekar Narava, S/o. Sri N. Appa Rao, aged about 47 years, Occ: Director, M/s. Infinite Shipping and Logisticks P.Ltd., R/o.D.No.7 -17-7A, Kirlampudi Layout, Near Siva Shivani Public School, Visakhapatnam, Andhra Pradesh-530002 ....Defendant

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.5,39,357.36Ps. (Rupees Five Lakh Thirty Nine Thousand Three Hundred Fifty Seven and Thirty Six Paise only) together with subsequent interest @2.95% per month compounded monthly and service charges from date of suit till realization and costs and the same stands posted to **10-03-2026** for your appearance in person or through duly appointed Advocate at **10-30** A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff
H.No.16-11-16/T/5, West Prasanthnagar Colony, Moosarambagh, Hyderabad-500 036

కంప్యూటర్ టేబుళ్ల వితరణ

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల కంప్యూటర్ విభాగానికి తగరపువలసకు చెందిన మణికంఠ ఫుడ్ కోర్టు యాజమాన్యం నాలుగు కంప్యూటర్ టేబుళ్లను విరాళంగా అందజేశారు. ఆనందపురం మండలం వేములవలస గ్రామానికి చెందిన ఉషాదేవి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి డాక్టర్ ఎం.రామజోగినాయుడు 20 సిట్టింగ్ బెంచీలను అందజేశారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. శ్రీవాణి తెలిపారు. వారికి కళాశాల ప్రిన్సిపల్ కృతజ్ఞతలు తెలిపారు.

27న జాబ్ మేళా

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 27వ తేదీన జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్.మురళీకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ అధ్వర్యంలో జరుగు జాబ్ మేళాలో ఎంకామ్, ఎంబిఏ, ఏదైనా డిగ్రీ, ఇంటర్ ఆపైన, డిప్లమో, బిటెక్, కెమికల్, ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ, బికామ్ కంప్యూటర్, టెన్త్ ఉత్తీర్ణత పొందిన వారు జాబ్ మేళా లో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు వినియోగించుకోవాలని కోరారు.

ముక్త్‌భారత్‌పై అవగాహన

ప్రజాశక్తి -పద్మనాభం : ఎస్ఒఎస్ చిల్డ్రన్ విలేజ్, జిల్లా బాలల సంరక్షణ విభాగం సంయుక్తంగా రేవిడి వెంకటాపురం జిల్లా పరిషత్ హైస్కూల్లో బాల్య వివాహ ముక్త్‌భారత్ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం ఏర్పాటుచేశారు. బాల్య వివాహాల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా బాలల రక్షణాధికారి దాసరి చంద్రశేఖర్ అందరిచేత బాల్య వివాహాలను అరికడతామని ప్రతిజ్ఞ చేయించారు. ఎస్ఒఎస్ చిల్డ్రన్ విలేజ్ ప్రతినిధులు ఎన్.రవిప్రకాష్, అనన్య, ప్రధానోపాధ్యాయులు వి.శంకరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి -పద్మనాభం : రేవిడి బిసి బాయ్స్ హాస్టల్ యజమాని కీర్తిశేషులు గుల్లపల్లి లక్ష్మీనారాయణరావు వర్ధంతి సందర్భంగా వారి కుమార్తెలు ఉమాదేవి, గంగారత్నం నిరుపేదలకు, వృద్ధులకు 100 దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస యువజన సేవా సంఘం అధ్యక్షులు కోన సన్యాసినాయుడు, కార్యదర్శి మంత్రి ప్రగడ పద్మనాభస్వామి, కోశాధికారి మజ్జి శంకర్రావు, సభ్యులు సీర కనకరాజు, సారిక పైడినాయుడు తదితరులు పాల్గొన్నారు.

రాజారావుకు సన్మానం

ప్రజాశక్తి - ఆరిలోవ : ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్‌గా నియమితులైన 11వ వార్డు టిడిపి అధ్యక్షుడు ముగడ రాజారావుకు జిల్లా చౌక దుకాణాదారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రేషన్ డీలర్లు అభినందనలు తెలిపారు. బుధవారం ఐజిబిసి ఫారెస్ట్ పార్కులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాజారావును టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల జిల్లా అధ్యక్షులు చిట్టిరాజు, మాకిన ప్రసాద్, కుమార్, పులపర్తి రాజు పాల్గొన్నారు.

చోడె పట్టాభిరామ్‌కు అభినందనలు

ప్రజాశక్తి - ఆరిలోవ : విశాఖపట్నం జిల్లా పార్లమెంటు టిడిపి అధ్యక్షునిగా నియమితులైన చోడె వెంకటపట్టాభిరామ్‌ను 13వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి, సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తురకపూడి బాలస్వామి, మారిక జక్కన్న, వడిసెల శ్రీనివాస్, పి.బాలరాజు, గుంజ శ్రీనివాసరావు, కిల్లంపల్లి శ్రీనివాసరావు, మాసాబత్తుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జిమ్‌సర్‌లో అల్ట్రాసౌండ్ అనస్థీషియాపై శిక్షణ

ప్రజాశక్తి-మధురవాడ : గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) అనస్థీషియాలజీ విభాగం ఆధ్వర్యంలో వైద్యుల కోసం 'అడ్వాన్స్‌డ్ అల్ట్రాసౌండ్ గైడెడ్ అనస్థీషియా (ఎయుజిఆర్ఎ)'పై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో ప్రాంతీయ అనస్థీషియా, నొప్పి నియంత్రణలో ఇటీవల వచ్చిన ఆధునిక పరిజ్ఞానంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఎయుజిఆర్ఎ అనస్థీషియా విధానం రియల్ టైమ్ అల్ట్రాసౌండ్ ఇమేజింగ్ ద్వారా నర్వ్ బ్లాక్స్ కోసం సూది కదలికలను ఖచ్చితంగా మార్గనిర్దేశం చేయడం సాధ్యమవుతుంది. దీనివల్ల నరాలు రక్తనాళాలు, లోకల్ అనస్థీటిక్ వ్యాప్తిని స్పష్టంగా చూడగలుగుతారు. ఈ వర్క్‌షాప్‌ను జిమ్‌సర్ ప్రో-వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి ప్రారంభించారు. ఎయిమ్స్ మంగళగిరి నుంచి వచ్చిన ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఘనశ్యామ్ బియాని, డాక్టర్ మణికిరణ్‌తో పాటు పలువురు సీనియర్ అనస్థీషియాలజిస్టులు ఎయుజిఆర్ఎపై వైద్యులకు అవగాహన కలిగించారు. కార్యక్రమంలో జిమ్‌సర్ డీన్ డాక్టర్ ఎస్.పి.రావు, అకాడమీ ఆఫ్ రీజినల్ అనస్థీషియా ఆఫ్ ఇండియా (ఎఆర్ఎ) అధ్యక్షుడు డాక్టర్ జావేద్‌ఖాన్, సలహాదారు డాక్టర్ టివిఎస్.గోపాల్ పాల్గొన్నారు.

ఆంధ్ర యువ సంకల్ప్‌లో కాకర సురేష్‌కుమార్‌కు గుర్తింపు

ప్రజాశక్తి-ఆనందపురం: ఆంధ్ర యువ సంకల్ప్-2025 కార్యక్రమంలో ఆనందపురం మండలానికి చెందిన కాకర సురేష్ కుమార్ రాష్ట్రస్థాయి గుర్తింపు పొందారు. యువజన సేవల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డిజిటల్ మారథాన్లో ఆయన రూపొందించిన అవగాహన వీడియో ఎంపికైంది. సోషల్ రెస్పాన్సిబిలిటీస్ విభాగంలో సమాజంలో చైతన్యం కలిగించే విధంగా రూపొందించిన ఈ వీడియోకు విశేష స్పందన లభించింది. బోయపాలెం గెడ్డ సమీపంలో అవగాహన బ్యానర్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించే అంశాలతో రూపొందించిన వీడియోను రాష్ట్రస్థాయి సదస్సులో ప్రదర్శించడంతో ఆయనకు ఈ గుర్తింపు దక్కింది. ఈ సందర్భంగా వెల్లంకి గ్రామానికి చెందిన వృక్ష ఫౌండేషన్ చైర్మన్ కాకర సురేష్ కుమార్‌ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, యువ నాయకులు గంటా రవితేజ, చిక్కాల విజయబాబు అభినందించారు.

సురేష్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

కాలువలు, కల్వర్టులకు శంకుస్థాపన

ప్రజాశక్తి- కొమ్మాది : జివిఎంసి 5వ వార్డు పరిధి సాయిరాం కాలనీలో సుమారు రూ.16 లక్షల వ్యయంతో కాలువలు, కల్వర్టుల నిర్మాణ పనులకు కార్పొరేటర్ మొల్లి హేమలత బుధవారం శంకుస్థాపనచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సహకారంతో వార్డులో రోడ్లు, కాలువలు, మెట్ల మార్గాలు, తాగునీటి సమస్యలు పరిష్కరించగలుగుతున్నామన్నారు. ఇంకా కొన్ని ప్రాంతాల్లో చిన్నచిన్న పనులు మిగిలి ఉన్నాయని, వాటిని కూడా తొందరలోనే పూర్తిచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొల్లి లక్ష్మణరావు, ఈగల రవికుమార్, బొడ్డేపల్లి రంగారావు, ఆవాల నీలయ్య, కురుమోజు గోవిందరావు, రోణంకి నారాయణరావు, దుర్గారావు యోగేశ్వరరావు, కర్రి సన్యాసిరావు, సంతోష్, జగ్గారావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు

ఎన్ఎస్ఆర్ఐటిలో 'జాయ్ ఆఫ్ ఇంజినీరింగ్'పై అవగాహన

ప్రజాశక్తి -ఆనందపురం: మండలంలోని శొంఠ్యాం నడింపల్లి సత్యనారాయణరాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో జెఎన్‌టియు కాకినాడ ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కెవిఎస్‌జి.మురళీకృష్ణతో 'జాయ్ ఆఫ్ ఇంజినీరింగ్' అంశంపై విద్యార్థులకు ప్రేరణాత్మక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ మురళీకృష్ణ తన రచనలలోని వ్యక్తిత్వ వికాస అంశాలను విద్యార్థులకు వివరించారు. ఇంజినీరింగ్ విద్య ప్రాముఖ్యత, జీవనంలో నైతిక విలువలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన ప్రవర్తన వంటి కీలక అంశాలపై ఆయన ప్రసంగించారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎన్.ప్రసాదరాజు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.శంభుప్రసాద్, సిఎంఒ డాక్టర్ పి.సుబ్బరాజు, ప్రొఫెసర్ ఆర్.వేణుగోపాల్, బేసిక్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ వి.కృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులు ఇటువంటి అవగాహనా కార్యక్రమాల ద్వారా జీవిత విలువలను అవగతం చేసుకోవాలని సూచించారు. అనంతరం మురళీకృష్ణను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది.

టిడిపి నాయకులు అప్పలనాయుడు మృతి

పలువురు సంతాపం

గాడు అప్పలనాయుడు (ఫైల్)

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి 3వ వార్డు గాడు వీధికి చెందిన గాడు అప్పలనాయుడు (58) బుధవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఉదయం ఇంటి వద్ద అపస్మారక స్థితికి చేరుకున్న అప్పలనాయుడును కుటుంబ సభ్యులు హుటాహుటిన సీతమ్మధారలోని ఎన్ఆర్ఐ కిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. గుండె పోటు రావడంతో ఆసుపత్రి లోనే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు

అప్పలనాయుడు మృదుభాషిగా, అందరితో స్నేహ భావంతో ఉండే వాడని పార్టీ శ్రేణుల్లోను, ఇతర రాజకీయ పార్టీల నేతల్లోను మంచి అభిప్రాయం ఉంది. 2006 నుంచి సుమారు రెండేళ్ల పాటు పద్మనాభం మండలం బి.తాళ్లవలస విఆర్‌ఒగా పని చేశారు. తర్వాత ఉద్యోగం నుంచి స్వచ్ఛందంగా తప్పుకుని రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్నారని కుటుంబ సభ్యులు, అతని సన్నిహితులు తెలిపారు. ఎన్‌టిఆర్‌పై ఉన్న అభిమానంతో టిడిపిలో చేరి, చనిపోయిన వరకూ అదే పార్టీలో ఉన్నారు. అప్పలనాయుడు భార్య చిన్ని కుమారి లక్ష్మి 2021 మార్చిలో జరిగిన జివిఎంసి ఎన్నికల్లో 2వ వార్డు నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి కార్పొరేటర్‌గా గెలుపొందారు. వీరికి కుమారుడు యశ్వంత్, కుమార్తె సత్య శ్రావణి ఉన్నారు. ఇద్దరు పిల్లలూ ఉన్నత చదువులు అభ్యసించారు.

ఎమ్మెల్యే గంటా సంతాపం

సమాచారం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వెంటనే ఎన్ఆర్ఐ కిమ్స్ ఆసుపత్రికి వెళ్లారు. అప్పలనాయుడు భౌతికకాయాన్ని సందర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అప్పలనాయుడు మృతి టిడిపికి, వ్యక్తిగతంగా తనకూ ఎంతో లోటు అని విచారం వ్యక్తం చేశారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పట్టణంలోని ప్రముఖులు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

నేరాలు ఘోరాలు

వ్యక్తి దారుణ హత్య

ప్రజాశక్తి-పరవాడ : మండలంలోని గ్రేటర్ విశాఖ 79వ వార్డు లంకెలపాలెం శివారు వినాయక నగర్ లేఔట్‌లో మంగళవారం రాత్రి ఒక వ్యక్తి హత్యకు గురయ్యాడు. బుధవారం ఉదయం స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడు అదే ప్రాంతంలో నివాసం ఉంటున్న ఈగల వెంకు నాయుడుగా గుర్తించారు. మృతుడి భార్య మురళి సరస్వతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పరవాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనకు సంబంధించి అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నట్లు పరవాడ సిఐ ఆర్.మల్లికార్జునరావు మీడియా సమావేశంలో తెలిపారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు వెల్లడించారు.

భార్యను హత్య చేసిన భర్త

ప్రజాశక్తి-యలమంచిలి టౌన్ : యలమంచిలి పట్టణంలోని ధర్మవరం ఎస్సి కాలనీ సచివాలయం పరిధిలోని ఒక స్క్రాప్ దుకాణంలో భార్యను భర్త హత్య చేసిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. సిఐ ధనుంజయరావు తెలిపిన వివరాలు ప్రకారం... ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాకేష్ యలమంచిలి ధర్మవరంలోని ఒక స్క్రాప్ దుకాణంలో పనిచేయడానికి వచ్చి, తరువాత తనే స్వయంగా స్క్రాప్ దుకాణం నడుపుతున్నాడు. రాకేష్, అతని భార్య మాయ, ఆరు నెలల కుమార్తెతో యలమంచిలిలోని ధర్మవరంలో అద్దె ఇంటిలో నివాసముంటున్నారు. భార్యపై అనుమానంతో ఇద్దరూ తరచూ గొడవ పడుతున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం 10.30 గంటల సమయంలో భార్యాభర్తలు గొడవపడ్డారు. ఈ సమయంలో రాకేష్ తన దగ్గర ఉన్న స్క్రూ డ్రైవర్‌తో మాయాను పొడిచి తలను గొడకు గుద్దటంతో మాయకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే రాకేష్ అక్కడ నుంచి స్థానిక యలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రికి మాయను తీసుకెళ్లగా అప్పటికే ఆమె చనిపోయిందని డాక్టర్ నిర్ధారించారు. ఇన్‌చార్జి విఆర్‌ఓ పిల్లి మారేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాకేష్‌ను అదుపులోకి తీసుకొని హత్య కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని సిఐ ధనుంజయరావు తెలిపారు. ఆరు నెలల పాపను ఐసిడిఎస్ అధికారులు అందించారు.

వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి- అనకాపల్లి రూరల్ : అనకాపల్లి శారదనదిలోకి దూకి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నారు. బుధవారం సుమారు సాయంత్రం 4 గంటల సమయంలో బ్రిడ్జి పైనుండి శారద నదిలోకి దూకి మృతి చెందాడు. మృతుడు కశింకోట వాసి పూజారి వెంకటరమణగా ప్రాథమిక సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆటోను ఢీకొన్న ద్విచక్ర వాహనం

- బైకిస్టు దుర్మరణం

ప్రజాశక్తి-యలమంచిలి టౌన్ : వేగంగా వెళ్తున్న ద్విచక్ర వాహనం ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొన్న ప్రమాదంలో బైక్ నడుపుతున్న వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన బుధవారం స్థానిక డిసిసిబి బ్యాంకు సమీపంలో చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలు ప్రకారం... యలమంచిలి నుంచి ముగ్గురు వ్యక్తులు బైకుపై వేగంగా వెళ్తూ బుధవారం సాయంత్రం 5.30 గంటల సమయంలో స్థానిక డిసిసిబి బ్యాంకు వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న ఆటోను బలంగా ఢీకొన్నారు. దీంతో ఆటో తిరబడిపోయింది. బైక్‌పైన వెళుతున్న ముగ్గురుకి తీవ్ర గాయాలు కాగా, ఆటోలో ఉన్న ఐదుగురు ప్రమాణికులు గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా మార్గ మధ్యలో బైకిస్టు మృతి చెందారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఏటిఎం కార్డులతో చోరీకి పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి -గాజువాక : ఏటిఎం సెంటర్లలో కార్డులను మార్పిడి చేసి నగదును చోరీకి పాల్పడుతున్న వ్యక్తిని గాజువాక పోలీసులు బుధవారం అరెస్టుచేశారు. తెలంగాణకు చెందిన బానోతి రాజు (30) ఏటిఎం కేంద్రాల వద్ద సహాయం చేస్తున్నట్లు నటిస్తూ పిన్ నంబర్ తెలుసుకుని, కార్డు మార్చి నగదు డ్రా చేసి చోరీకి పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ విధంగా ఇతనిపై ఏపీ, తెలంగాణల్లో 12 కేసులు ఉన్నాయని వివరించారు. ఇతని నుంచి ఏటిఎం కార్డులు, రూ.50 వేలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి-సీతమ్మధార : మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖలోని ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో సూపరింటెండెంట్ డాక్టర్ వి.మీనాక్షి జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో హాస్పిటల్ ఆర్ఎంఒ డాక్టర్ నవీన్ కుమార్, డాక్టర్ సూర్యచంద్ర, యూనియన్ గౌరవాధ్యక్షులు ఎస్.వెంకట్రావు, అధ్యక్షులు పి.తులసీరామ్, ఉపాధ్యక్షులు ఎం.దేవి, వి.వసంత్‌కృష్ణ, బాబు పాల్గొన్నారు.

సిపిఐ శత వసంతాల జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-మధురవాడ : సిపిఐ శత వసంతాల సందర్భంగా జివిఎంసి 5వ వార్డు పరిధి మారికవలస జంక్షన్‌లోని విశాలాంధ్ర ప్రాంగణం జాతీయ రహదారిపై పార్టీ పతాకాన్ని విశాలాంధ్ర సీనియర్ పాత్రికేయుడు బొల్లు కృష్ణారావు ఎగురవేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు మరుపిళ్ల పైడిరాజు మాట్లాడుతూ, భారత దేశ స్వాతంత్ర పోరాటంలోను, స్వాతంత్ర అనంతరం ప్రజలు, కార్మికులు, కర్షకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందని తెలిపారు. పార్టీ శత వార్షికోత్సవాలు సందర్భంగా ఈ నెల 26వ తేదీ ఉదయం 10 గంటలకు విశాఖ సరస్వతీ పార్కు నుండి జివిఎంసి గాంధీ విగ్రహం వరకు నిర్వహించే ప్రజా ప్రదర్శనలో ప్రజలు, పార్టీ, ప్రజా సంఘాల శ్రేణులందరూ పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర విశాఖ ఎడిషన్ మేనేజర్ సనపల నరసింహులు, సిబ్బంది పి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి- వేపగుంట : సింహాచలంలోని వరాహలక్ష్మీ నరసింహ స్వామిని బుధవారం పలువురు ప్రముఖులు వేర్వేరుగా దర్శించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి సిహెచ్.మానవేంద్రనాథ్‌రాయ్, భారత యువ క్రికెటర్ శ్రీచరణి వేర్వేరుగా దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. వారు ముందుగా కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. అనంతరం అంతరాలయంలో శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని ఆలయ అధికారులు స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించి, ప్రసాదాలను, చిత్రపటాన్ని అందజేశారు.

జ్యోతికి గంటా అభినందనలు

ప్రజాశక్తి -మధురవాడ : దక్షిణ కొరియా గుమిలో జరుగుతున్న 26వ ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో 100 మీటర్ల హర్డిల్స్‌ను 12.96 సెకన్లలో పూర్తి చేసి సరికొత్త రికార్డు సృష్టించిన ఎర్రాజీ జ్యోతికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు. జ్యోతి భీమిలి మండలం మజ్జిపేటకు చెందిన క్రీడాకారిణి కావడం అందరికీ గర్వకారణమన్నారు. భవిష్యత్తులో ఆమె ఒలింపిక్స్ సహా మరిన్ని అంతర్జాతీయ పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి -పద్మనాభం : పద్మనాభం సచివాలయ ప్రాంగణంలో బుధవారం ఆర్‌కె హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని విశేష స్పందన లభించింది. కృష్ణాపురం, పద్మనాభం, మద్ది గ్రామాల నుండి 220 మంది పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు వైద్యులు కె.సత్యానంద ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో ఎంపిపి కె.రాంబాబు, గ్రామస్తులు సన్యాసిరావు, పద్ది త్రినాథ్ స్వామి పాల్గొన్నారు.

వృథాగా తాగునీరు

ప్రజాశక్తి-వేపగుంట : జివిఎంసి 98వ వార్డు పరిధి సింహపురికాలనీలో తాగు నీరు వృథాగా పోయింది. సింహపురి కాలనీ ఫేజ్-2లో ప్రైవేట్ స్థల యజమాని తన స్థలాన్ని శుభ్రపరిచే క్రమంలో మంచినీరు సరఫరా చేసే మ్యానువల్‌కు తగిలి పైపు పగలడంతో నీరు లీకైంది. బుధవారం ఉదయం నీరు వరదలా పారింది.

వృథాగా పోతున్న నీరు

నకిలీ కార్మిక నేతలపై చర్యకు డిమాండ్

ప్రజాశక్తి- ములగాడ : కార్మిక నేతలమంటూ హెచ్‌పిసిఎల్ వద్ద అలజడి సృష్టిస్తున్న నకిలీ నాయకులపై చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యాన బుధవారం హెచ్‌పిసిఎల్ లేబర్ గేటు వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, స్థానిక పేరుతో కొందరు యూనియన్‌కు సంబంధం లేని వ్యక్తులు కార్మిక నేతలుగా చెలామణి అవుతూ కాంట్రాక్టర్లను బెదిరించి డబ్బులు వసూలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. వందలాది ఎకరాలలో విస్తరించిన హెచ్‌పిసిఎల్ పరిశ్రమపై తమకు మాత్రమే హక్కులు ఉన్నాయంటూ కొందరు రౌడీమూకలు పరిశ్రమ గేట్ల వద్దకు చేరి కాంట్రాక్టర్లను, కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తూ బెదిరింపులు దాడులకు పాల్పడుతున్నారని తెలిపారు. కేవలం ధనాపేక్షే లక్ష్యంగా దందాలకు పాల్పడుతూ కార్మిక సంక్షేమం కోసం పాటుపడుతున్న అసలైన కార్మిక సంఘాలకు అపకీర్తిని అంటగడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టవ్యతిరేకంగా జరుగుతున్న ఈ దందాపై పారిశ్రామిక ప్రాంత ప్రజలలోనూ తీవ్రవ్యతిరేకత వ్యక్తమవుతున్నా హెచ్‌పిసిఎల్ యాజమాన్యం తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తోందని అసహనం వ్యక్తం చేశారు. స్థానికులకు 75 శాతం మేర ఉపాధి కల్పించాలన్న నిబంధనలను తుంగలో తొక్కుతూ హెచ్‌పిసిఎల్ యజమాన్యం కొందరిని అడ్డుపెట్టుకొని కుటిల యత్నాలు చేస్తోందని ఆరోపించారు. ఈ వ్యవహారంపై రాజకీయాలకతీతంగా ఐక్యపోరాటానికి తామంతా సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఇప్పటికైనా యజమాన్యం, స్థానిక పోలీసులు, కార్మిక సంక్షేమ శాఖ అధికారులు స్పందించి నకిలీ కార్మిక నేతలపై చర్యలు చేపట్టాలని, లేకుంటే పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి ఐఎన్‌టియుసి జాతీయ కార్యదర్శి మంత్రి రాజశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో 60వ వార్డు కార్పొరేటర్ పివి సురేష్, అఖిలపక్ష కార్మిక సంఘాల నేతలు భోగవిల్లి నాగభూషణం, కసిరెడ్డి సత్యనారాయణ, లక్ష్మణమూర్తి, నక్కా లక్ష్మణరావు, పొలిమేర శ్రీనివాసరావు, గుడేల రాంబాబు, ఎస్.తాతబాబు, పైడిరాజు, కరకవలస సంతోష్, తారక్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో పాల్గొన్న అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు

'విశాఖ'లో ముగిసిన ఫెస్ట్

ఫెస్ట్ ముగింపులో అతిథులను సన్మానిస్తున్న 'విశాఖ' ప్రతినిధులు

ప్రజాశక్తి- వేపగుంట : విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పాలిటెక్నిక్ కళాశాలలో రెండు రోజులు నిర్వహించిన విఐటి ఉత్సవ్-2025 బుధవారంతో ఘనంగా ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశాఖపట్నం ప్రభుత్వ కెమికల్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెవి.రమణ, ప్రముఖ సినీ నటుడు ప్రభాస్ శ్రీను హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభాస్ శ్రీను మాట్లాడుతూ, విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడంతో పాటు, జీవితంలో క్రమశిక్షణ కలిగి ఉండాలని సూచించారు. డాక్టర్ కెవి.రమణ మాట్లాడుతూ, విద్యార్థులు సాంకేతిక విద్యపై పట్టు సాధించి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. వేడుకల్లో భాగంగా ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, మొదటి సంవత్సరం విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు. చదువులో ప్రతిభ కనబరిచిన అకడమిక్ టాపర్లకు, వివిధ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అతిథుల ద్వారా బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు బి.భాస్కరరావు, పి.వెంకటేశ్వరరావు, పి.ప్రకాష్, ఎ.పి.సుబ్బరాజు, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జివి.ప్రదీప్‌వర్మ, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ పి.ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సామాజిక మార్పునకు యువత సాధనం కావాలి

ప్రజాశక్తి -ములగాడ : యువత సామాజిక అంశాలపై అవగాహన పెంచుకుని, సామాజిక మార్పునకు సాధనం కావాలని ఎయు జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డి.సింహాచలం పేర్కొన్నారు. జివిఎంసి 60, 61 వార్డులలో సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథకం జూనియర్, డిగ్రీ కళాశాలల యూనిట్లు నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరాలను బుధవారం ఆయన విడివిడిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతకు సామాజిక దృక్పథం ఎంతో అవసరమన్నారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులను స్థానిక నాయకులు మజ్జి సోమేష్, సర్వసిద్ధి శ్రీలక్ష్మి అభినందించారు. 61వ వార్డు పల్లివీధిలోని సేవా శిబిరాన్ని ఐపిఎస్.భాగ్యలక్ష్మి, ప్రియదర్శిని కాలనీలోని సేవా శిబిరాన్ని వై.అనసూయాదేవి, వెంకన్నపాలెంలోని సేవా శిబిరాన్ని వి.అంజలీదేవి, 60వ వార్డు జవహర్‌నగర్‌లోని సేవా శిబిరాన్ని సంధ్యారాణి, ఇందిరా కాలనీలోని సేవా శిబిరాన్ని నదియా నిర్వహించారు.

స్టీల్ త్రిఫ్ట్ సొసైటీ ఐడి కార్డు, ట్యాగ్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖ స్టీల్‌ప్లాంట్ త్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన ఐడి కార్డు హోల్డర్, ట్యాగ్‌ను ప్లాంట్ డైరెక్టర్ (ఫైనాన్స్) విజయ్‌కుమార్ ఆదేశాల మేరకు ఆయన చాంబర్‌లో ఆవిష్కరించారు. నూతన సంవత్సర కానుకగా రూపొందించిన ఈ ఐడి కార్డ్ హోల్డర్, ట్యాగ్‌లను ఉద్యోగులు వినియోగించుకునే విధంగా సొసైటీ అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా త్రిఫ్ట్ సొసైటీ సభ్యులు, వారి కుటుంబ సభ్యులకు క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలను సొసైటీ పాలకవర్గం తెలియజేసింది. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు కె.ఆనంద్‌కుమార్, కార్యదర్శి డి.శ్రీరామచంద్రమూర్తి, కోశాధికారి డివిఎస్ఎస్.కొండరాజు, డైరెక్టర్ ఫైనాన్స్ ప్రతినిధులు కె.శ్రీనివాస్, ఎంవి.రమణ, సొసైటీ ప్రతినిధి జె.అయోధ్యరామ్, అధ్యక్షులు యు.రామస్వామి, సొసైటీ చీఫ్ మేనేజర్ కె.దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.

ఐటి కార్డు, ట్యాగ్‌ను ఆవిష్కరిస్తున్న ఫైనాన్స్ డైరెక్టర్, యూనియన్ల నాయకులు

స్మార్ట్ ఫోన్లు పంపిణీ

ప్రజాశక్తి -గాజువాక : జివిఎంసి 85వ వార్డు పరిధి పెదమడకలో అంగన్‌వాడీ కార్యకర్తలకు స్మార్ట్ ఫోన్లను వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంగన్‌వాడీ పిల్లలు హాజరు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం ప్రణాళిక, టీకాలు తదితర అంశాలను అనుసరించడానికి ఉపయోగపడేలా స్మార్ట్ ఫోన్లను అందజేసినట్లు తెలిపారు. 85వ వార్డు టిడిపి అధ్యక్షులు కర్రి దశాంధ్ర మాట్లాడుతూ, అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలేవైనా ఉంటే ఎమ్మెల్యే, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీఇచ్చారు. అగనంపూడి సెక్టర్ సూపర్‌వైజర్ అదిరెడ్డి చెల్లయమ్మ మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాలకు మరుగుదొడ్ల నిమిత్తం నిధులు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బలిరెడ్డి సత్యనారాయణ, ఉద్దరాజు గీత, అన్నపూర్ణ, గంతకోరు సత్యవతి, రావాడ శిరీష, ఎస్.సాయి, సరస్వతి, లక్కరాజు బొర్రమ్మ, ఇ.విజయ్ కుమారి, కె.పైడితల్లి పాల్గొన్నారు.

3న ఎన్‌జిఒ ఎన్నికలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ఎన్‌జిఒ హోమ్‌లో 2026 జనవరి 3వ తేదీన ఎన్‌జిఒ భీమిలి తాలూకా యూనిట్ కార్యవర్గ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎపి ఎన్‌జిఒ సంఘం భీమిలి తాలూకా యూనిట్ కార్యదర్శి కె.సాయిబాబా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం ప్రతినిధి అప్పలరాజు ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ఈ నెల 27న నామ పత్రాల స్వీకరణ, 28న ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. జనవరి 3వ తేదీ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నిక, అనంతరం ఫలితాలు ప్రకటిస్తామని పేర్కొన్నారు

26న బహిరంగ వేలం

ప్రజాశక్తి- పద్మనాభం : పద్మనాభంలోని అనంతపద్మనాభస్వామి కల్యాణ మండపంలో శుభకార్యాల నిమిత్తం ఈనెల 26న ధర్మాదాయ దేవదాయ శాఖ ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు పి.లక్ష్మీనారాయణ రాజు తెలిపారు. స్వామివారి కల్యాణ మండపంలో ఏడాది పాటు వివిధ రకాల శుభకార్యాలకు నిర్వహించే నిమిత్తం చేపట్టే వేలంలో పాల్గొనదలచిన వారు రూ.25 వేల విలువైన డిమాండ్ డ్రాఫ్ట్‌తో హాజరుకావాలని పేర్కొన్నారు.

సిపిఎం నేత అప్పలరాజుపై పీడీ యాక్ట్‌ను రద్దు చేయాలి

- బేషరతుగా విడుదల చేయాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు

ప్రజాశక్తి-అనకాపల్లి
సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యం.అప్పలరాజుపై ప్రభుత్వం పెట్టిన పీడీ యాక్టును రద్దు చేసి తక్షణమే ఆయన్ను బేషరత్తుగా విడుదల చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. అనకాపల్లి సిపిఎం కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో కోటేశ్వరరావు మాట్లాడుతూ బల్క్ డ్రగ్ పార్క్ అనుమతులు రద్దు చేయాలని ప్రజల పక్షాన పోరాటం నిర్వహించిన అప్పలరాజుపై పీడీ యాక్ట్ పెట్టి అక్రమ కేసులు బనాయించి విశాఖ సెంట్రల్ జైలు తరలించడం అమానుషం, అప్రజాస్వామిక చర్య అని పేర్కొన్నారు. గత 15 సంవత్సరాలుగా నక్కపల్లి ప్రాంతంలో ప్రభుత్వం చేపట్టిన బలవంతపు సేకరణకు వ్యతిరేకంగా అప్పలరాజు అనేక పోరాటాలు నిర్వహించారని, అనేక నిర్బంధాలను తట్టుకొని ప్రజల పక్షాన ఆయన నిలబడ్డారని తెలిపారు. ఈ నేపథ్యంలో కుట్రపూరితంగా ప్రభుత్వం ఆయనపై కేసులు బనాయించిందన్నారు. రాజయ్యపేటలో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేయబోమని ఇటీవల అనకాపల్లి పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రాజయ్యపేట గ్రామస్తులకు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో ఎలాంటి ఆందోళనలు జరగడం లేదని, అయినప్పటికీ ప్రభుత్వం కుట్రపూరితంగా బుధవారం అప్పలరాజుపై పి.డి. యాక్టు బనాయించి సెంట్రల్ జైలు తరలించడం దుర్మార్గమన్నారు. స్మగ్లర్లు, గుండాలు, మాఫియాలపై బనాయించాల్సిన పీడీ యాక్ట్‌ను ప్రజా ఉద్యమకారులపైనా, ప్రజల పక్షాన పోరాడుతున్న వారిపైనా బనాయించడం అప్రజాస్వామిక చర్య అని పేర్కొన్నారు. తక్షణమే పిడి యాక్టుని రద్దు చేసి అప్పలరాజు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ శంకరరావు, గనిశెట్టి సత్యనారాయణ, గంటా శ్రీరామ్ పాల్గొన్నారు.

సిపిఐ ఖండన

అనకాపల్లి : బల్క్ డ్రగ్ పార్కు ఉద్యమంలో పాల్గొన్న సిపిఎం నేత ఎం అప్పలరాజును పిడి యాక్ట్ కింద అరెస్ట్ చేయడం దుర్మార్గమని సిపిఐ జిల్లా కార్యదర్శి రాజాన దొరబాబు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బల్క్ డ్రగ్ పార్క్ వల్ల మత్స్యకారుల జీవన విధానం దెబ్బతింటుందని, చుట్టుపక్కల ఉన్న గ్రామాలు కాలుష్యంతో నిండిపోతుందని ఆందోళన చేస్తుండగా, ప్రజల ఉద్యమానికి సంఘీభావం తెలిపే కమ్యూనిస్టు నేతల మీద అత్యంత దుర్మార్గంగా పీడీ యాక్ట్ పెట్టి అరెస్ట్ చేయడాన్ని దొరబాబు తీవ్రంగా ఖండించారు.

రైతు సంఘం ఖండన

మునగపాక : సిపిఎం నేత, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం అప్పలరాజుపై పీడీ యాక్ట్ పెట్టి అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు, కోశాధికారి గండి నాయన బాబులు బుధవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. అప్పలరాజు రైతాంగ సమస్యల పైనా, మత్స్యకారుల సమస్యలపైనా అనేక పోరాటాలు చేశారని తెలిపారు. ప్రజా సమస్యలపై ఉద్యమిస్తున్న నాయకుడిని అరెస్టు చేయడం దారుణమని, తక్షణమే అప్పలరాజును విడుదల చేయాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాయని హెచ్చరించారు.

అక్రమ అరెస్టుపై నిరసనల వెల్లువ

దేవరాపల్లిలో నిరసన తెలుపుతున్న సిపిఎం నేతలు, ప్రజలు

ప్రజాశక్తి-అనకాపల్లి : సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యం.అప్పలరాజుపై ప్రభుత్వం పీడీ యాక్టు కింద అక్రమంగా అరెస్టు చేయడంపై జిల్లా వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. అప్పలరాజు అరెస్టును ఖండిస్తూ బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో అనకాపల్లి బాటా సెంటర్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శంకర్‌రావు మాట్లాడుతూ పీడీ యాక్టును కలెక్టర్ పెట్టడం జిల్లా చరిత్రలోనే ప్రథమమన్నారు. ప్రజా పోరాటాలపై ఇటువంటి చర్యలకు పాల్పడితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే అప్పలరాజును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గంటా శ్రీరామ్, వివి శ్రీనివాసరావు, ఏ రాజు, టి సురేష్, మహాలక్ష్మి నాయుడు, నాగిరెడ్డి సత్యనారాయణ, కార్మికులు పాల్గొన్నారు.

ఎస్.రాయవరం : అప్పలరాజు అరెస్టును ఖండిస్తూ మండలంలోని అడ్డురోడ్డు సెంటర్‌లో సిపిఎం ఆధ్వర్యాన నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.సత్యనారాయణ, మనబాల రాజేష్ మాట్లాడుతూ ప్రజల హక్కుల కోసం పోరాడుతున్న వారిని అణిచివేయడం ద్వారా ప్రభుత్వం తన వైఫల్యాలను దాచుకోవాలని చూస్తోందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కె.ప్రసాద్, మైలపల్లి బాలాజీ, శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవరాపల్లి : సిపిఎం నేత అప్పలరాజుపై ప్రభుత్వం, పోలీసులు పెట్టిన తప్పుడు కేసులను బేషరత్తుగా ఉపసంహరించుకొని ఆయన్ను విడుదల చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యాన దేవరాపల్లిలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి.వెంకన్న మాట్లాడుతూ సిపిఎం నేతలపై తప్పుడు కేసులు పెట్టి మత్స్యకారులు ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సిహెచ్.దేముడు, సిహెచ్.రాంబాబు, పి.దేముడు, కె.శ్రీను, కె.సుధాకర్, ఆసిబోయిన నాయుడు, సిహెచ్.లక్ష్మి, సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్.రాయవరం మండల అడ్డురోడ్డులో..

కశింకోట : అప్పలరాజు అక్రమ అరెస్ట్‌పై కశింకోట మండలం తాళ్లపాలెంలో సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు దాకారపు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టి ఉద్యమాన్ని అణచలేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కార్మికులు ఎం.అప్పలరాజు, బెన్నయ్య, ఎం.సత్తిబాబు, భోదపు నాగరాజు, వెంకటేశ్వర్లు, మజ్జి వెంకటరమణ పాల్గొన్నారు.

నక్కపల్లి : సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అప్పలరాజును పోలీసులు అరెస్టు చేయడంతో మండలంలోని మత్స్యకార గ్రామమైన రాజయ్యపేటలో సిపిఎం నాయకులు బుధవారం నిరసన తెలిపాం. సిపిఎం మండల కమిటీ సభ్యులు మహేశ పల్లి మహేష్ బాబు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అప్పలరాజు పై ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ తప్పుడు కేసులు నమోదు చేయడం తగదన్నారు. సీపీఎం నాయకులు కోడా కాశీరావు, గోసల సోమేశ్వరరావు, బొంది నూకరాజు, దేముడు, మైలపల్లి అప్పలరాజు, మైలపల్లి జాను, ఎం.కాశి, ఎం.నరేష్, శ్రీను, పలువురు మత్స్యకార మహిళలు పాల్గొన్నారు.

నర్సీపట్నంలో...

నర్సీపట్నం రూరల్ : సిపిఎం నేత అప్పలరాజును అక్రమ అరెస్టును ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు ఖండించారు. స్థానిక ఐదు రోడ్ల జంక్షన్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో అరెస్టులపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు రాజు మాట్లాడుతూ, నక్కపల్లిలో ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఎం నాయకులు అప్పలరాజును అరెస్టు చేసి కేసు నమోదు చేయడం దుర్మార్గమైన చర్యని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఎం నాయకులు ఈరెల్లి చిరంజీవి, డి.శివ, నానాజీ, గోవిందు, రమణ, అప్పారావు పాల్గొన్నారు.

రావికమతం : అప్పలరాజును అక్రమ అరెస్టును నిరసిస్తూ రావికమతం మండలం కోమిరి, అజయ్యపురం గ్రామాల్లో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం సిపిఎం నాయకులు పొంగి చంద్రయ్య, రాజు మాట్లాడుతూ, నక్కపల్లి లో ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న సీపీఎం నాయకులు అప్పలరాజు పై తప్పుడు కేసులు పెట్టారన్నారు.అక్రమ కేసులతో ప్రజా పోరాటాలను ఆపలేరని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

కశింకోట మండల తాళ్లపాలెంలో..

నక్కపల్లి మండలం రాజయ్యపేటలో...

శిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

ఫిజియో థెరపీ వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-అనకాపల్లి, అనకాపల్లి రూరల్ : అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం నిర్వహించిన ఉచిత ఫిజియోథెరపీ మెడికల్ క్యాంపుకు విశేష స్పందన లభించింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ సీనియర్ ఫిజియోథెరపీ డాక్టర్ ప్రియాంక ప్రోత్సాహంతో ఈ మెడికల్ క్యాంపు నిర్వహించడం అభినందనీయమన్నారు. వికలాంగుల కోసం ఆరోగ్య నిపుణులచే ప్రత్యేక పరీక్షలు చేస్తూ దీర్ఘకాలిక సమస్యలతో బాధపడే వారికి నడుము, ముడుకులు, పక్షవాతం ఉన్నవారికి ఫిజియోథెరపీపై అవగాహన కలిగించి అవసరమైన వారికి వైద్య సేవలు అందించడాన్ని కొనియాడారు. అనంతరం క్యాంపు నిర్వహించిన వైద్య బృందాన్ని సత్కరించారు. మెడికల్ క్యాంపులో 226 వికలాంగులు, 55 మంది పేషెంట్లు చికిత్స పొందారు. ఫిజియో థెరపిస్ట్ భవాని, సెవెన్ హిల్స్, కేర్ ఆస్పత్రుల నుంచి నిపుణులైన ఫిజియోథెరపిస్టులు 10 మంది వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ హైమావతి, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాసరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణారావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఆళ్ల రామచంద్రరావు, తాడి శాంతి కుమారి రామకృష్ణ, గొర్లి శేఖర్, డాక్టర్ డిడి నాయుడు, ఉల్లింగల రమేష్ పాల్గొన్నారు.

నూకాంబికను దర్శించుకున్న మండలి వెంకటరామ్

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి నూకాంబిక అమ్మవారిని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ కుమారుడు అవనిగడ్డ జనసేన పార్టీ ఇంచార్జ్ మండలి వెంకట్‌రామ్ దర్శించుకున్నారు. అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రాంకీ ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన్ను సత్కరించి, పట్టు వస్త్రాలు, అమ్మవారి జ్ఞాపకను, తీర్థ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, ఆలయ కమిటీ ఛైర్మన్ పీలా నాగ శ్రీను, డైరెక్టర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఆలయానికి రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి-పరవాడ : పరవాడ మండలం ఈ బోనంగి పంచాయితీ పరిధిలోని ఫార్మాసిటీ కాలనీ ఆనుకొని ఉన్న సంజీవ పర్వతంపై నిర్మించిన శ్రీఅభయ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే భక్తులకు సరైన రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను స్థానిక నేతలు పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్‌బాబు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి భక్తుల సౌకర్యార్థం తన సొంత నిధుల నుంచి రూ.5 లక్షలు వెచ్చించి కొంతమేర రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ రోడ్డు నిర్మాణ పనులను గురువారం ఎమ్మెల్యే సోదరుడు పంచకర్ల ప్రసాద్ ప్రారంభించారు. కార్యక్రమానికి ఎన్‌డీఏ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

వి.సంతపాలెం మాజీ సర్పంచ్ దేముడమ్మ మృతి

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండలంలోని వారాడ సంతపాలెం గ్రామ మాజీ సర్పంచ్ వేచలపు దేముడమ్మ మంగళవారం రాత్రి (82) మరణించారు. దీర్ఘకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె సాగర్ నగర్‌లో నివాసముంటున్న చిన్న కొడుకు ఎరుకు నాయుడు వద్ద ఉంటున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె పరిస్థితి విషమించడంతో నాలుగు రోజుల కిందట విశాఖపట్నంలోని నవోట ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించారు. ఆమె పెద్ద కుమారుడు వీఎస్ నాయుడు కె.కోటపాడు మండల టిడిపి నాయకుడు. దేముడమ్మ మరణ వార్త తెలుసుకున్న మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి బుధవారం ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, నరవ రాంబాబు, పీవీజీ కుమార్, జీవీఎంసీ 8వ వార్డు కార్పొరేటర్ లొడగల అప్పారావు, మాజీ కార్పొరేటర్లు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం

ప్రజాశక్తి-అనకాపల్లి : జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జివిఎంసి ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టరు విజయకృష్ణన్, జిల్లా వినియోగదారుల కమిషన్ న్యాయమూర్తి జి.తనూజారాణి ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినియోగించే వస్తువుల నాణ్యత, సరైన తూకంతో కొనుగోలు చేయాలని, వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ప్లాస్టిక్ సంచులు బదులుగా చేతి, గుడ్డ సంచులు వినియోగించాలని తమ తల్లి తండ్రులకు తెలియజేయాలని కోరారు. విశాఖపట్నం జిల్లా వినియోగదారుల కమిషన్ న్యాయమూర్తి జి.తనూజారాణి మాట్లాడుతూ తాము జిల్లాలోని వినియోగదారుల సమస్యలు, పరిహారం పరిష్కరిస్తున్నామని చెప్పారు. జిల్లా వినియోగదారుల నిర్వాహక సభ్యుడు తోట శత్రుఘ్నుడు మాట్లాడుతూ ప్రతి వినియోగదారుడు తమ బాధ్యతగా ప్రతి కొనుగోలుపై బిల్లు/రసీదు పొందాలని కోరారు. జిల్లా డ్రగ్స్ కంట్రోల్ అధికారి ఇందిరాభారతి మాట్లాడుతూ మందులు కొనుగోలు చేసినప్పుడు, మందుల నాణ్యత వినియోగ ముగుంపు నెల, సంవత్సరం చూడాలన్నారు. జిల్లా కన్స్యూమర్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు రొంగలి రాంబాబు మాట్లాడుతూ తమ ఆధ్వర్యంలో విరివిగా సమావేశాలు జరుపుతూ వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వక్తృత్వ, వ్యాస రచన పోటీల్లో మొదటి, రెండవ, మూడవ స్థానాల్లో నిలిచిన పాఠశాల విద్యార్థులకు కలెక్టర్ నగదు ప్రోత్సాహకం, ప్రశంశా పత్రాలు అందజేశారు. ప్రాంగణంలో వివిధ శాఖలు ఏర్పాటుచేసిన స్టాల్స్ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమములో జిల్లా పౌర సరఫరాల అధికారి మూర్తి, జిల్లా విద్యాధికారి అప్పారావు నాయుడు, జిల్లా స్థాయి అధికారులు, పాఠశాల, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ సిహెచ్.విష్ణుమూర్తి మాట్లాడుతూ, వినియోగదారుల రక్షణ చట్టం ప్రకారం వినియోగదారులకు అనేక హక్కులు ఉన్నట్లు వివరించారు. సీనియర్ అధ్యాపకులు, అకడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ బి.సహదేవుడు మాట్లాడుతూ, డిజిటల్ జస్టిస్ పద్ధతి ద్వారా సమర్థవంతమైన సేవలు వినియోగదారులకు అందించడం జాతీయ వినియోగదారుల ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో కామర్స్ అధ్యాపకులు శ్రీనివాసరావు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

దివ్య శైలుకు బహుమతి అందజేస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్

దివ్యశైలుకు నగదు బహుమతి

ప్రజాశక్తి-అనకాపల్లి : జాతీయ వినియోగదారుల హక్కులు దినోత్సవం పురష్కరించుకొని జిల్లా స్థాయిలో జరిగిన వ్యాస రచన పోటీలో అనకాపల్లి మండలం కూండ్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని దివ్య శైలు ప్రథమ బహుమతి పొందారు. స్థానిక జీవీఎంసీ పట్టణ బాలిక బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం కలెక్టర్ విజయ్ కృష్ణన్ చేతులు మీదుగా 5 వేల రూపాయలు నగదు బహుమతి, ప్రశంసా పత్రం అందజేశారు. విద్యార్థినితో పాటు గైడ్ టీచర్‌గా వ్యవహరించిన తెలుగు ఉపాధ్యాయులు కోరాడ అప్పలరాజును, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.సన్యాసి నాయుడు, మిగిలిన ఉపాధ్యాయులు అభినందించారు.

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి-కె.కోటపాడు : "బాల్ వివాహ్ ముక్త్ భారత్" 100రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం చౌడువాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ చౌడువాడ సెక్టార్ ఇంచార్జి సూపర్ వైజర్ శివలంక అనిత, హెచ్ఎం జివి.రమణరాజు, చౌడువాడ, మల్లంపాలెం అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు ఈశ్వరమ్మ, మంగవేణి, సత్యవతి, పరదేశమ్మ, జగదీశ్వరి, సుబ్బలక్ష్మి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

మునగపాక : బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం అవుతాయని యలమంచిలి ఐసిడిఎస్ సూపర్వైజర్ కె.అన్నపూర్ణ అన్నారు. మండలంలోని మల్లవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం బాల్య వివాహ ముక్తభారత్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎం పద్మ, ఐ శ్రీలక్ష్మి, విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : మండలంలోని పెద్ద మదీనా, చిన మదీన, గున్నెంపూడి, ఐతంపూడి, కేపీ అగ్రహారం, కొండపాలెం, పైడంపేట గ్రామాల్లో ఈనెల 26న విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఎపిఇపిడిసిఎల్ నర్సీపట్నం డిఈ ఏవిఎన్ఎం.అప్పారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్తు లైన్లో మెయింటినెన్స్ నిమిత్తం శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

పిఎం సూర్యఘర్ పథకంపై అవగాహన

ప్రజాశక్తి-పరవాడ : పరవాడ మండలం ఈపీ.బోనంగి సెక్షన్ పరిధిలోని వాడచీపురుపల్లి గ్రామంలో పీఎం సూర్యఘర్ పథకంపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జేఎన్‌పీసీ పరవాడ ఉపవిభాగానికి చెందిన ఈఈ గ్రామ ప్రజలకు పథకం వివరాలను వివరించారు. సూర్యఘర్ పథకం ద్వారా గృహాల పైకప్పులపై సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుని విద్యుత్ ఖర్చు తగ్గించుకోవచ్చని తెలిపారు. సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ, దరఖాస్తు ప్రక్రియ, అర్హతలు తదితర అంశాలపై స్పష్టత ఇచ్చారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది, పెద్దలు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

ప్రజాశక్తి-సబ్బవరం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం రెండవ రోజు ప్రత్యేక సేవా శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు డి.కృష్ణవేణి మాట్లాడుతూ సాంకేతిక నైపుణ్యత, జీవన నైపుణ్యాలు జీవితానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా వాటిని జీవితంలో భాగం చేసుకుంటూ సత్ప్రవర్తన కలిగినప్పుడే మంచి ఎదుగుదల ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి, వాలంటీర్లు పాల్గొన్నారు.

సదరం సర్టిఫికెట్ల పంపిణీ

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు రూ.15వేలు పొందుటకు ఐదుగురు వికలాంగులకు ప్రభుత్వం మంజూరు చేసిన సదరం ధ్రువీకరణ పత్రాలను బుధవారం ఎంపిడిఒ శివప్రసాద్ వికలాంగులకు అందజేశారు. మండలంలో గల, పోలేపల్లి దిబ్బిడి, చిన అప్పన్నపాలెం గ్రామాల్లో 90 శాతం వైకల్యంతో మంచానికి, వీల్ చైర్‌కి పరిమితమైన వికలాంగులకు వీటిని అందజేశారు. కార్యక్రమంలో ఏపీఎం రాజబాబు, ఆకుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : మండలంలోని సిహెచ్ అగ్రహారం, రేబాక, కాపుశెట్టివాని పాలెం, గోలగాం, తలారివాని పాలెం, గోపాలపురం, అక్కిరెడ్డిపాలెం, తుమ్మపాల, మార్టూరు గ్రామాలలో 43 మందికి సీఎం సహాయ నిధి కింద మంజూరు రూ.22.54 లక్షల విలువైన చెక్కులను రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన పోలీసులకు అవార్డులు

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : జిల్లా పోలీసు శాఖలోని సాంకేతిక విభాగంలో పనిచేస్తున్న బి.సురేశ్‌బాబు, సిసిటిఎన్ఎస్ విభాగం నిపుణుడు బెవర గోవిందరావు, సైబర్ క్రైమ్ విభాగ నిపుణుడు ఏఎస్.కృష్ణమూర్తి రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కమెండేషన్ డిస్క్-2025 అవార్డులను అందుకున్నారు. ఈ మేరకు వారిని పలువురి అభినందించారు. ఈ అవార్డులతో విధి నిర్వహణలో తమ బాధ్యత మరింత పెరిగిందని వారు తెలిపారు.

ఎన్‌టిపిసి కాలుష్య నియంత్రణ, ఉపాధిపై సమీక్ష

సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పంచకర్ల, ఎన్‌టిపిసి అధికారులు

ప్రజాశక్తి-పరవాడ : ఎన్‌టీపీసీ పరిధిలోని కాలుష్య నియంత్రణతో పాటు స్థానిక యువతకు ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. పరవాడ మండలం ఎన్‌టీపీసీ ప్రధాన కార్యాలయంలో బుధవారం అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌టీపీసీ కాలుష్య బాధిత గ్రామాల్లో సిఎస్సార్ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. తాగునీరు, రహదారులు, ఆరోగ్యం, విద్య వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఎన్‌టీపీసీ ముడి సరుకు రవాణా వల్ల తీవ్ర కాలుష్యం ఏర్పడుతున్నదని, దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లారీలు ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా టార్పలిన్లు పూర్తిగా కప్పాలని, అధిక లోడుతో రవాణా జరగకుండా కఠినంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. స్థానిక నిరుద్యోగ యువతకు ఎన్‌టీపీసీలో ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఎన్‌టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సమీర్ శర్మ, జనరల్ మేనేజర్లు అహ్మద్ కౌనియన్ రాజా, హెచ్‌కె.వర్మ, ఏజీఎం బీబీ.పాత్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-అనకాపల్లి : విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ సూచించారు. విద్యార్థులు పరిశుభ్రంగా తయారు అగుటవలన వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని తెలిపారు. జి.వి.ఎం.సి. బాలుర ఉన్నత పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తనిఖీ చేసారు. పాఠశాలలో భోజనం నాణ్యత, ముస్తాబు కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతగా ఉండాలని, శుభ్రమైన మంచినీరు అందించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి జిల్లాలో ప్రారంభించిన ముస్తాబు కార్యక్రమం అమలు తీరును పరిశీలిస్తూ ఈ కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా అమలుచేసి ఆదర్శంగా నిలవాలని సూచించారు. పాఠశాలకు శుభ్రంగా తయారై రావాలని, ప్రతిరోజు స్నానం చేయాలని, గోళ్ళ ఎప్పటికప్పుడు కత్తిరించుకొని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, భోజనానికి ముందు తప్పని సరిగా చేతులు శుభ్రం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

ఎట్టకేలకు క్రీడా మైదానం మరమ్మతులు

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : అనకాపల్లి ఎన్టీఆర్ క్రీడా మైదానం మరమ్మతులకు జీవీఎంసీ అధికారులు చర్యలు చేపట్టారు. గత కొంతకాలంగా గ్రౌండ్ చిన్నా భిన్నంగా మారడంతో విమర్శలు ఎక్కువయ్యాయి. ఆటలు ఆడేందుకు వీలు లేకపోవడంతో పాటు వాకర్స్‌కు కూడా అనువుగా లేకుండా పోయింది. దీంతో క్రీడాభిమానులు జీవీఎంసీ అధికారులు తీరును ఎండగట్టారు. ప్రైవేట్ కార్యక్రమాలకు గ్రౌండ్ ఇవ్వడంతో క్రీడలకు పనికిరాకుండా పోతుందని వాపోయారు. ఎట్టకేలకు జోనల్ కమిషనర్ చక్రవర్తి గ్రౌండ్‌ను బాగు చేయడానికి చర్యలు చేపట్టారు.

నారపాడు పంచాయతీ విభజనపై గ్రామసభ

- ఇరు గ్రూపుల మధ్య ఘర్షణ

- సభను వాయిదా వేసిన సర్పంచ్

వాగ్వివాదం చేసుకుంటున్న ఇరు గ్రూపుల వారు

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని నారపాడు పంచాయతీ విభజన కోసం బుధవారం గ్రామసభ ఏర్పాటు చేయగా, ఇరు గ్రూపుల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకోవడంతో గ్రామసభను వాయిదా వేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పంచాయతీల విభజన కోసం గ్రామ సభలు పెట్టి పంచాయతీలను విభజించుకోవచ్చునని జీవో ఇవ్వడంతో నారపాడు పంచాయతీ విభజన కోసం బుధవారం సర్పంచ్ మామిడి శంకర్రావు ఆధ్వర్యాన గ్రామసభ ఏర్పాటు చేశారు. పంచాయతీలో పదిమంది వార్డు సభ్యులు ఉండగా ఎనిమిది మంది గ్రామసభకు హాజరయ్యారు. వార్డు సభ్యుల కోరం సరిపోవడంతో సభ నిర్వహించారు. గ్రామసభకు హాజరైన 8 మందిలో ఐదుగురు వార్డు సభ్యులు పంచాయతీ విభజనకు మద్దతుగా చేతులెత్తగా, ముగ్గురు వార్డు సభ్యులు వ్యతిరేకించారు. ఇదే సమయంలో పంచాయతీ పరిధిలోని అమ్ములపాలెం, బలిజ పాలెం గ్రామస్తులు పంచాయతీ విభజన కావాలని సుమారు 400 మంది సంతకాల సేకరించి గ్రామసభకు సమర్పించి తీర్మానం చేయాలని కోరారు. దీనిని నారపాడు గ్రామస్తులు వ్యతిరేకించారు. ఎప్పటిలాగే పంచాయతీ కలిసి ఉండాలని పట్టుపట్టారు. దీంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాగ్వివాడం చోటుచేసుకుంది. దీంతో స్థానిక సీఐ జి.రామచంద్రరావు, ఎస్సై సింహాచలం రంగ ప్రవేశం చేసి ఇరు వర్గాలకు నచ్చజెప్పి ఘర్షణను సర్దుమణిగేలా చేశారు. ఈ నేపథ్యంలో గ్రామసభను వాయిదా వేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. మళ్లీ పంచాయితీలో దండోరా వేయించి గ్రామసభ నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నారపాడు పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అటవీ సంపద కొల్లగొట్టడంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : మండలంలోని ఆర్.శివరాంపురం గ్రామ సమీపంలో గల నీలమెట్ట, జారుమెట్ట ప్రాంతాల్లో ఉన్న నీలగిరి చెట్లను బీట్ వాచర్ తీడ సత్యారావు ఆధ్వర్యంలో కొంత కాలంగా అక్రమంగా నరికించి అమ్ముకుంటున్నారని టిడిపి నాయకులు కోరుకొండ రవికుమార్ ఫారెస్ట్ రేంజర్ సతీష్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. లక్షలాది రూపాయలు విలువైన కలపను రాత్రులు ట్రాక్టర్‌పై తరలిస్తున్నట్లు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. కలప అక్రమ రవాణాదారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

నీలగిరి చెట్లును నరికివేసిన దృశ్యం

మట్టి తరలింపుపై వివాదం

ఎఎంఆర్ సంస్థ ప్రతినిధులను నిలదీసిన రైతులు, ఇటుక బట్టీ వ్యాపారులు

ప్రజాశక్తి-గొలుగొండ:మట్టిని తరలిస్తే సంస్థకు ఫీజు చెల్లించాలని, లేనిపక్షంలో మట్టిని తరలిస్తున్న వాహనాలను సీట్ చేస్తామని చెప్పిన ఏఎంఆర్ సంస్థ ప్రతినిధులపై మండలంలో చీడిగుమ్మల రైతులు, ఇటుక బట్టి వ్యాపారులు నిలదీశారు. దీంతో వారంతా కలిసి తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షులు కామరెడ్డి గోవింద్ తో కలిసి సంస్థ ప్రతినిధులతో వాగ్వాదానికి దిగారు. మట్టి గ్రావెల్ తరలింపు పై ఫీజు వసూలు చేయడానికి తమకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని ఏఎన్ఆర్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. దానికి సంబంధించిన అనుమతి పత్రాలను కూడా గోవిందు తదితరులకు చూపించారు. రైతులు భూముల్లో మట్టిని చదును చేసుకోవడానికి ఫీజులు వసూలు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ విషయాన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుని దృష్టికి తీసుకువెళ్తామని, రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని ఆయన తెలిపారు. అప్పటివరకు రైతులకు అవసరమైన మట్టి తరలించే వాహనాలను అడ్డుకుంటే కుదరదన్నారు. కొంతసేపటి తర్వాత మైనింగ్ శాఖ జియాలజిస్ట్ వెంకట్రావు సంఘటన స్థలానికి వచ్చి రైతులతో మాట్లాడారు. ఏ ఎం ఆర్ సంస్థ అనేది ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుందని, అనుమతులు లేని గ్రావెల్ తవ్వకాలకు, వ్యాపారాత్మక అవసరాల కోసం మట్టిని తరలించినా ఆ సంస్థకు ఫీజు చెల్లించాలని ఆయన తెలిపారు. రైతులు సొంత అవసరాల కోసం, ఇళ్ల నిర్మాణాలు కోసం మట్టి తరలించుకుంటే స్థానిక అధికారుల అనుమతులు తీసుకొని మట్టి తరలించుకోవాలని ఆయన తెలిపారు.

మైనింగ్ జియాలజిస్ట్ వెంకటరావుతో మాట్లాడుతున్న కామిరెడ్డి గోవింద్

బాధితులకు చెక్కులు అందిస్తున్న సొసైటీ అధ్యక్షులు

బీమా చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-మాడుగుల:కోఆపరేటివ్ సొసైటీలో వ్యవసాయ రుణం తీసుకొని మరణించిన సభ్య రైతు కుటుంబాలకు ఇన్సూరెన్స్ చెక్కులు అందించడం జరుగుతుందని టిడిపి మండల అధ్యక్షులు, వమ్మలి కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు నందారపు సన్యాసిరావు పేర్కొన్నారు. వమ్మలి పిఎసిఎస్ లో రుణం తీసుకుని మరణించిన కర్రి అప్పారావు కుటుంబానికి రూ.30వేలు, కొసిరెడ్డి అప్పలనాయుడు కుటుంబానికి రూ.15వేలు చొప్పున బుధవారం బీమా పరిహారం చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రామేశ్వర నరసింగరావు, డీ. సీతారామ్, సొసైటీ సీఈవో ఎస్వీ. రమణ, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీనివాసరావు

డిజిటల్ టెక్నాలజీతో ఉపాధి

ప్రజాశక్తి -నర్సీపట్నం రూరల్: డిజిటల్ టెక్నాలజీ తో గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి లభిస్తుందని భారతీయ ప్రజా సేవా పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎం.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం నర్సీపట్నం స్థానిక అయ్యన్న కాలనీలో గుగోరా ఈ కామర్స్‌ను లాంఛనంగా ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, డిజిటల్ టెక్నాలజీ ద్వారా యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. అందుకు అవసరమైన ఈ కామర్స్ వేదిక గ్రామీణ యువతకు ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో దోదపడుతుందన్నారు. రోజువారి అవసరాలకు అవసరమైన ఉత్పత్తులను ఈ యాప్ ద్వారా కొనుగోలు సులభంగా చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, స్థానిక నాయకులు, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు

పిహెచ్‌సికి 30 కుర్చీలు అందజేత

ప్రజాశక్తి- నక్కపల్లి:మండలంలో గొడిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ లిమిటెడ్, క్రెడిట్ యాక్సిస్ ఇండియా ఫౌండేషన్ సంయుక్తంగా సి ఎస్ ఆర్ కార్యక్రమంలో భాగంగా బుధవారం 30 కుర్చీలు అందజేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు సౌకర్యార్థం కొరకు ఆసుపత్రికి కుర్చీలు అందజేసినట్లు తెలిపారు. క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ లిమిటెడ్ కంపెనీ విశాఖపట్నం డివిజనల్ మేనేజర్ వెంకట రమణ,ఏరియా మేనేజర్ జి.రాంబాబు, ఇంటర్నల్ ఆడిటర్ షమ్మీమ్ బాషా, కె.ప్రేమ్ కుమార్, వై. నాగరాజు, బ్రాంచ్ మేనేజర్ పి. శ్రీనివాస్ రావు, స్థానిక బ్రాంచ్ సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సూపరింటెండెంట్ బి.శ్రావణ సంధ్య, డాక్టర్ ఉదయ్ ప్రసాంత్, ఎల్‌సిడి కె.శ్రీకాంత్ పాల్గొన్నారు.

కుర్చీలు అందజేస్తున్న బ్రాంచ్ ఉద్యోగులు

హోమియో వైద్యశాల

హోమియో వైద్యాధికారిని నియమించరూ..

ప్రజాశక్తి-చీడికాడ:చీడికాడ మండలం ఖండివారం ఆసుపత్రిలో హెూమియో వైద్యాధికారి లేక రోగులు ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడ పనిచేసిన వైద్యాధికారిణిని ఆరు నెలల క్రితం బదిలీ అయ్యారు. దీంతో, ఇక్కడ వైద్యాధికారి పోస్టు ఖాళీగా ఉంది. ఈ హాస్పిటల్‌కు యం.కోడూరు హెూమియో హాస్పిటల్ కు చెందిన వైద్యాధికారిణిని ఇన్చార్జిగా నియమించారు. పూర్తి స్థాయి వైద్యాధికారిని నియమించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

డిప్యూటీ సిఎంకు కృతజ్ఞతలు

ప్రజాశక్తి -గొల్లుగొండ: రెల్లి కార్పొరేషన్ ఏర్పాటుపై ప్రస్తావించిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టుగా కృష్ణదేవి పేటల రెల్లిహక్కుల రిజర్వేషన్ పోరాట సమితి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. మండలంలో కృష్ణ దేవి పేటలో బుధవారం ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు యర్రం శెట్టి అప్పన్న బాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అన్ని కులాల వారికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రెల్లి కులానికి ఇప్పటివరకు కార్పొరేషన్ లేకపోవడం బాధాకరమన్నారు. రెల్లి కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు డిప్యూటీ సీఎం సిఫార్సు మేరకు ముఖ్యమంత్రి ఆయా శాఖలకు ఆదేశించడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. రెల్లి కులస్తులను అన్ని విధాలా ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు లోవ రాజు, సత్యనారాయణ, కృష్ణ, కొండబాబు, శివకుమార్, చినబాబు, శ్రీను, దుర్గలు హర్షం వ్యక్తం చేశారు.

హంస వాహనంపై వెంకన్న ఊరేగింపు

ఊరేగిస్తున్న అర్చకులు

ప్రజాశక్తి -నక్కపల్లి:ప్రాచీన పుణ్యక్షేత్రమైన ఉపమాక వెంకన్న ఆలయంలో ధనుర్మాసోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం గోవిందుడుని హంస వాహనంపై పురవీధుల్లో ఊరేగించారు.మాడవీధుల్లో అర్చక బృందం ఆధ్వర్యంలో తిరువీధి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల వర ప్రసాదాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, నండూరి రాజ గోపాలాచార్యులు, సాయి, పలువురు భక్తులు పాల్గొన్నారు.

టిడిపి జిల్లా ఉపాధ్యక్షునిగా దాసు

ప్రజాశక్తి వడ్డాది:అనకాపల్లి జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడిగా బుచ్చియ్యపేట మండలం ఎల్బీపురంకి చెందిన తమరాన సింహాద్రి అప్పన్న(దాసు) నియమితుల య్యారు. ఈ మేరకు పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. దాసు గతంలో లోపూడి ఎంపీటీసీగా, ఎల్బీపురం సర్పంచ్ గా, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా పనిచేశారు. తనకు ఇచ్చిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తానని, స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేస్తానని దాసు తెలిపారు.

రీ టెండర్ ద్వారా గుర్రాల పార్కు నిర్మాణం

ప్రజాశక్తి - ఆరిలోవ : ముడసర్లోవలోని గుర్రాల పార్కు ఏర్పాటుకు గత ప్రభుత్వం చేసిన ఒప్పందంలో లోపాలు ఉన్నందున ఆ టెండర్‌ను కౌన్సిల్‌లో రద్దుచేసి రీ టెండర్ ద్వారా అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా గుర్రాల పార్కును తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టనున్నట్లు మేయర్ పీలా శ్రీనివాసరావు తెలిపారు. విశాఖ ఎంపీ శ్రీభరత్, స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, 13వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీతతో కలిసి గుర్రాల పార్కును మేయర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, తెలుగుదేశం ప్రభుత్వం గుర్రాల పార్కు ఏర్పాటుకు వ్యతిరేకం కాదని, గత ప్రభుత్వంలో గుర్రాలను కొని, వాటికి మేత, షెడ్లు, కరెంటు బిల్లు, కేర్ టేకర్ ఖర్చులు జివిఎంసి భరించేలా ఒప్పందం కుదుర్చుకున్నారని, ఇది నిర్వహించేవారు నెలకు రూ.3 వేలు మాత్రమే జివిఎంసికి చెల్లించేలా ఉన్న విధానాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరిగా లేదన్నారు. ఇప్పటి వరకు జరిగిన పనులకు రూ.3 కోట్లు మంజూరు చేసినట్టు తెలిసిందని, దానికి తగ్గ పనులు ఇక్కడ కనిపించలేదన్నారు. ఇప్పటికే నిర్మాణ పనులు జరిగి మధ్యలో నిలిచిన గుర్రాల పార్కును పూర్తిచేసి, దేశంలో మంచి వెండర్‌ను తీసుకొచ్చి ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ, గుర్రాల పార్కు ఏర్పాటుకు తాము వ్యతిరేకం కాదని, టెండర్ పిలిచే విధానాన్ని మాత్రమే వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ముడసర్లోవ పార్కును అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తామని, పిల్లలకు స్కేటింగ్ పార్కు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేనాటికి కేంద్ర ప్రభుత్వ నిధులతో సుమారు రూ.595 కోట్లతో పద్మనాభం, మధురవాడ, ఎండాడ తదితర ప్రాంతాల ప్రజలకు తాగునీటి పథకాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి ప్రధాన ఇంజినీరు సత్యనారాయణరాజు జోనల్ కమిషనర్ శివప్రసాద్, డిడిహెచ్ ఎం.దామోదరరావు, టిడిపి నాయకులు కెల్లా సత్యనారాయణ, ఒమ్మి సన్యాసిరావు, ఏడువక సన్యాసిరావు, బుడుమూరు గోవింద్, ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం తదితరులు పాల్గొన్నారు.

పార్కును పరిశీలిస్తున్న ఎంపీ, మేయర్, ఎమ్మెల్యే

గిరిజనులకు రగ్గుల పంపిణీ

ప్రజాశక్తి-అరకులోయ రూరల్:తీవ్రమైన చలితో ఇబ్బందులు ఎదుర్కొంటున్న గిరిజన కుటుంబాలను ఆదుకునేందుకు అల్లూరి వాకర్స్ అసోసియేషన్ సహకారంతో అరకులోయ మండలం పద్మాపురం మేజర్ పంచాయతీ దుమ్మగూడ కాలనీలో బుధవారం రగ్గులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని దుమ్మగూడ కాలనీ ఉప సర్పంచ్ జన్ని భగత్ రాం ఆధ్వర్యంలో నిర్వహించారు. సుమారు 60 గిరిజన కుటుంబాలకు రగ్గులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కె.ధర్మ, ఎస్.బలరాం పాల్గొన్నారు.

ఆకర్షణీయంగా ఏసుక్రీస్తు కళాకృతి

చెక్కపై ఏసు జనన ప్రతిరూపం

ప్రజాశక్తి -నక్కపల్లి :మండలంలో చినదొడ్డుగల్లు గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు దార్ల రవి క్రిస్మస్ సందర్భంగా తన సూక్ష్మ కళను ప్రదర్శించాడు. గురువారం క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని చెక్కతో ఏసు జననం ఆకృతిని ఆవిష్కరించాడు. గంటన్నర సమయంలో ఈ ఆకృతిని చెక్కినట్లు రవి తెలిపారు.

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-మునగపాక : మండలంలోని గొల్లలపాలెం గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ బుధవారం శంకుస్థాపన చేశారు. భవన నిర్మాణానికి రూ.32 లక్షలు మంజూరైనట్లు తెలియజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు టెక్కలి పరశురాం, దొడ్డి శ్రీనివాసరావు, పాలిపిని శ్రీనివాసరావు, ఆడారి గణేష్, కోరుకొండ కాశి తదితరులు పాల్గొన్నారు.

గీతం ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారం

ప్రజాశక్తి-మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ విద్యార్థులకు 'టెక్నాలజి ఎక్స్‌ప్లోరేషన్ అండ్ ప్రొడక్ట్ ఇంజినీరింగ్ (టెప్)' కోర్సులో భాగంగా నిర్వహించిన సాంకేతిక పోటీలలో నూతన ఆవిష్కరణలతో ప్రతిభ చాటిన విద్యార్థులకు బుధవారం అవార్డులను అందజేశారు. గీతంలోని మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విద్యార్థులు దాదాపు 150 మంది బృందాలుగా ఏర్పడి దాదాపు 32కు పైగా సాంకేతిక ఆవిష్కరణలతో పోటీపడ్డారు. 3డి ప్రింటింగ్, డ్రిల్లింగ్, కటింగ్, గ్రైండింగ్, స్మార్ట్ వ్యవసాయ పద్దతులు ఉపయోగించి వివిధ రంగాలలోని వారికి ఉపయోగపడే పరికరాలు, ఇనుము, ప్లాస్టిక్, చెక్కతో రూపొందించారు. అగ్ని ప్రమాదాలలో రక్షించే రోబోట్, వర్షపునీటిని నిల్వచేసే పరిజ్ఞానం, అంధులకు మార్గం చూపించే పరికరాలు, సౌర్యశక్తితో నడిచే పరికరాలు, చేతి సంజ్ఞల ఆధారంగా పనిచేసే రోబోట్‌లు, వైద్య రంగంలో ఉపయోగపడే రోబో చేతి నమూనాలు, యంత్రాలను విద్యార్థులు రూపొందించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంచానికే పరిమితమైన రోగులకు సహాయం అందించే రోబోను రూపొందించిన విద్యార్థులకు ప్రథమ బహమతి, స్మార్ట్ వాకర్‌ను రూపొందించి విద్యార్థి బృందానికి ద్వితీయ బహుమతి, గాలిలో తేమ శాతాన్ని అదుపులో ఉంచేలా ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటి) పరిజ్ఞానం ఉపయోగించి స్మార్ట్ హ్యుమిడి ఫైయర్‌ను రూపొందించి విద్యార్థి బృందానికి తృతీయ బహుమతిని ప్రకటించారు. విద్యార్థులను గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజి డైరక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్రప్రసాద్, కోర్ ఇంజినీరింగ్ డైరక్టర్ ప్రొఫెసర్ భరణి చంద్రకుమార్, గీతం మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ ఆర్.రాజేశ్వరరెడ్డి అభినందించారు.

పారిశుధ్య రిక్షా ప్రారంభం

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని బుచ్చయ్యపేట గ్రామ పంచాయతీలో పారిశుధ్య నిర్వహణకు రిక్షా, డ్రమ్ములను బుధవారం గ్రామ సర్పంచ్ కోన నాయుడు, కూటమి నాయకులు తిర్రి చిరంజీవి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని నాగయ్యపేట పంచాయితీ శివారు సీతంపేట గ్రామంలో స్మశానవాటిక ప్రహారీ గోడ నిర్మాణానికి ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, జెడ్పీటీసీ కర్రి సత్యం బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ ప్రహారీకి మండల పరిషత్ నిధులు రూ.4 లక్షలు కేటాయించారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ వంటాకు పైడితల్లమ్మ, ఏ.కొత్తపల్లి సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ, స్థానిక నాయుకులు వంటాకు శ్రీను, జాగరపు లక్ష్మయ్య, కర్రి వెంకన్న, నొడగల వెంకటరావు, వాకాడ రామకృష్ణ, సంగపల్లి గంగరాజు పాల్గొన్నారు.

భూమి పూజలో పాల్గొన్న ఎంపిపి, జెడ్‌పిటిసి తదితరులు

సిఐటియు ప్రచార హోరు

-అఖిల భారత మహాసభ జయప్రదం కోసం కదులుతున్న కార్మికులు - ప్రజానీకం నుంచి విశేష స్పందన

కార్మికోద్యమ అగ్రగామి సిఐటియు అఖిల భారత మహాసభ ఈ నెల 30 నుంచి జనవరి 4 వరకూ విశాఖలో జరుగనున్న నేపథ్యంలో బుధవారం ఉమ్మడి విశాఖ జిల్లాలో ప్రచారం హోరెత్తింది. అనకాపల్లిలో నిర్వహించిన శ్రామిక ఉత్సవ్ ఎంతగానో ఆకట్టుకుంది. కొమ్మాదిలో కార్మికోద్యమ ఘట్టాలతో కూడిన ఫొటో ఎగ్జిబిషన్ ఆలోచింపజేసింది.

విశాఖలో ముఠా కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న సిహెచ్.నర్సింగరావు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ముఠా కార్మికులకు ఇఎస్ఐ, పిఎఫ్‌తో కూడిన సమగ్ర చట్టం చేసి ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు అన్నారు. సిఐటియు అఖిల భారత మహాసభ సందర్భంగా పూర్ణా మార్కెట్ వద్ద ముఠా కార్మికులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో కమ్యూనిస్టుల నాయకత్వంలో ఉన్న ప్రభుత్వం ముఠా కార్మికులకు సమగ్ర చట్టం తీసుకువచ్చి పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ దేశంలోనే ఆదర్శ ప్రభుత్వంగా నిలుస్తోందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ, మహాత్మా గాంధీ పేరును తీసివేయడమే కాకుండా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి లేకుండా చేయడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కంకణం కట్టుకుందని, దీనిని వ్యతిరేకించాలని యావత్ ప్రజానీకానికి సిఐటియు విజ్ఞప్తి చేస్తోందన్నారు. సిఐటియు జాతీయ మహాసభ జరుగుతున్న సందర్భంగా కాశీ నుండి కన్యాకుమారి వరకు కాకల తీరిన కార్మిక యోధులు విశాఖపట్నం వస్తున్నారన్నారు. దేశంలో కార్మికులు, కర్షకులు, సామాన్య ప్రజానీకం మీద పెద్ద ఎత్తున కూటమి, మోడీ ప్రభుత్వాలు దాడులు చేస్తున్నాయని, వీటన్నిటిపైన మహాసభలో విస్తృతంగా చర్చించి రాబోయే రోజుల్లో ఉద్యమాలను ఉధృతం చేయనున్నామన్నారు. విశాఖలో స్థానిక వ్యాపారాలను నాశనం చేసే విధంగా లూలూ మాల్‌ను తీసుకొస్తున్నారన్నారు. ఆ మాల్‌కు రాయితీలు ఇచ్చి విశాఖ బీచ్‌లో ఏర్పాటు చేయడానికి చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలను విరమించాలన్నారు. ఇప్పటికే వాల్ మార్ట్, డి మార్ట్ వంటి అనేక బడా కార్పోరేట్ సంస్థలు వచ్చి స్థానికంగా ఉన్నటువంటి వ్యాపారాలను కుదేలు చేసి, అందులో పని చేస్తున్నటువంటి ముఠా కార్మికులకు ఉపాధి లేకుండా చేశాయన్నారు. కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, 12 గంటల పని విధానాన్ని వ్యతిరేకించాలని, అందరికీ ఉద్యోగం, ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ విశాఖలో జరుగుతున్న సిఐటియు మహాసభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ముఠా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుబ్బారావు, సిఐటియు జగదాంబ జోన్ కార్యదర్శి కర్రి చంద్రశేఖర్, అధిక సంఖ్యలో ముఠా వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రామిక ఉత్సవ్ పోస్టర్ ఆవిష్కరణ

ఈ నెల 27 నుంచి జనవరి 2 వరకు విశాఖలోని ఎయు కన్వెన్షన్ హాల్ వెనుక ఉన్న ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో తలపెట్టిన శ్రామిక ఉత్సవ్ పోస్టర్‌ను మద్దిలపాలెంలో ఆవిష్కరించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ, అమరావతి బాలోత్సవం ప్రతినిధి రామరాజు, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్, విశాఖ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రమణ, చంటి, సిఐటియు నాయకులు కుమారి పాల్గొన్నారు. శ్రామిక ఉత్సవ్‌లో భాగంగా శ్రమ సంస్కృతి, నేషనల్ ఇంటిగ్రేషన్ వంటి సాంస్కృతిక కళారూపాలు, సైన్స్ ఎగ్జిబిషన్, ఫొటో ఎగ్జిబిషన్, కార్టూన్ ఎగ్జిబిషన్, బుక్ ఫెస్టివల్, సాహిత్య వేదిక, షార్ట్ ఫిలిం స్క్రీనింగ్ వంటి కార్యక్రమాలు ఉంటాయన్నారు. శ్రమైక జీవన సౌందర్యాన్ని ప్రతిబింబించే విధంగా అన్ని రకాల కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కార్యక్రమాలు సాగుతాయన్నారు. శ్రామిక ఉత్సవ్‌ను జిల్లా కలెక్టర్ ప్రారంభిస్తారన్నారు. సినీ ప్రముఖులు, స్థానిక కవులు, కళాకారులు జిల్లా అధికారులు పాల్గొంటారన్నారు.

అచ్యుతాపురంలో 2కె రన్ జెర్సీలు ఆవిష్కరిస్తున్న నాయకులు

శివశక్తినగర్‌లో ఫొటో ఎగ్జిబిషన్

కొమ్మాది : సిఐటియు అఖిలభారత 18వ మహాసభల సందర్భంగా విశాఖపట్నం జిల్లా కొమ్మాది శివశక్తినగర్ రహదారిలో బుధవారం ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటుచేశారు. అనేక కార్మిక, ఉద్యోగ, ప్రజా పోరాటాలు, స్వాతంత్రోద్యమ పోరాటాలు, రైతాంగ పోరాటాలు, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలు,పర్యావరణ పరిరక్షణ పోరాటాలు, రచయితలు, సిఐటియు అమరవీరుల చిత్రాలను ప్రదర్శించారు. ఈ ఎగ్జిబిషన్‌ను అనేకమంది ప్రజలు, కార్మికులు తిలకించారు. ఈ సందర్భంగా జోన్ అధ్యక్షులు డి.అప్పలరాజు మాట్లాడుతూ, కార్మికులు, శ్రామికులు, స్వయం ఉపాధి పొందుతున్న వారి హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హరిస్తున్నాయన్నారు. మహాసభ సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రజలు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి.మణి, పి.రాజ్‌కుమార్, పి.రాజశేఖర్, డి.కొండమ్మ, జి.మంగశ్రీ, జి.కిరణ్, సిహెచ్.శేషుబాబు, ఎ.లక్ష్మణ, టికె.శారద పాల్గొన్నారు.

శ్రామిక ఉత్సవ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అజశర్మ తదితరులు

సిఐటియు మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

మునగపాక : సిఐటియు అఖిలభారత 18వ మహాసభల వాల్ పోస్టర్‌ను మునగపాకలో బుధవారం సిఐటియు నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వివి.శ్రీనివాసరావు మాట్లాడుతూ సిఐటియు ఏర్పడిన తర్వాత విశాఖపట్నంలో జరుగుతున్న మొట్టమొదటి చారిత్రాత్మక అఖిలభారత మహాసభలలో యావన్మంది కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. దేశంలో కార్మికుల సమస్యలపై అకుంఠిత దీక్షతో పోరాడుతున్న సిఐటియు మహాసభలకు అందరూ సహకరించాలని కోరారు. జనవరి 4న ముగింపు సందర్భంగా విశాఖలో లక్షలాది మందితోజరుగు కార్మిక ప్రదర్శన, బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఆళ్ల మహేశ్వరరావు, ఎస్.బ్రహ్మాజీ, పెంటకోట సత్యనారాయణ, కాండ్రేగుల రాము తదితరులు పాల్గొన్నారు.

మునగపాకలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

2కె రన్ జెర్సీలు ఆవిష్కరణ

యలమంచిలిటౌన్ : సిఐటియు అఖిలభారత మహాసభలు సందర్భంగా ఈ నెల 27 శనివారం ఉదయం 6గంటలకు అచ్చుతాపురంలో జరగనున్న 2కె రన్‌లో యువతీ యువకులు, కార్మికులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని నాయకులు కోరారు. ఈ మేరకు 2కె రన్ జెర్సీలును బుధవారం అచ్యుతాపురంలో విడుదల చేశారు. 2కె రన్ విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతి అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఇసాన్ ఆసుపత్రి డాక్టర్ ధర్మిరెడ్డి వెంకట్, సీఐటీయు మండల కన్వీనర్ కే సోమునాయుడు, నాయకులు ఆర్.అరుణ్, జె.అప్పలరాజు, కడారి ఉమాశంకర్, ఎం.రమణ, కె వంశి తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాదిలో ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న నాయకులు